నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 25 జూన్ 2024 | www.navatelangana.com

మహాసముద్రం గండిని పరిశీలించిన మంత్రి

పర్యాటక ప్రాంతానికి ప్రణాళికలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ శివారులో గల మహాసముద్రం గండిని సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరిలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎత్తైన గుట్టలను కలుపుతూ మధ్యలో ఉన్న చెరువును చూడడానికి చాలా మంది పర్యాటకులు వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ ప్రాంతాన్నంతటిని ఒక పెద్ద పర్యాటక క్షేత్రంగా చేయడం కోసం టూరిజం శాఖతో సమావేశం నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బైలంపూర్ చెరువులో నీరు ఉంటే హుస్నాబాద్‌లో భూగర్భ జలాలు పెరుగుతాయని లేకుంటే, నీరు అడగంటి పోతుందని మంత్రికి స్థానికులు వివరించారు. భూగర్భ జలాలు పెరిగేలా చెరువుల మరమత్తులు, పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి వివరించారు

ఆలయ ఈవో సమక్షంలో ఉద్యోగుల కొట్లాట

దాడి చేసిన వారిపై ఏఈ స్టేషన్లో ఫిర్యాదు

ఏఈఓ, ప్లంబర్లపై ఎఫ్ఐఆర్ నమోదు

ఆలయ ఉద్యోగులకు ఈఓ మెమోలు జారీ

నవతెలంగాణ కొమురవెల్లి : కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవో సమక్షంలో ఉద్యోగులు కొట్టుకున్నారు. ఆలయంలో అక్రమాలకు పాల్పడిన సమాచారం ఇతరులకు చేరవేశాడనే కారణం చూపి ఆలయ ఈవో కార్యాలయంలో ఆదివారం ఏఈఓ గంగ శ్రీనివాస్, ప్లంబర్ విజయ్ కుమార్ తనపై దాడి చేశారని ఆలయ ఎలక్ట్రికల్ ఏ ఈ బ్రాహ్మండ్లపల్లి అంజయ్య సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. శ్రీనివాస్ విజయ్ కుమార్ లపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్టు పోలీసులు తెలిపారు.తన ముందు ఉద్యోగులు సహ ఉద్యోగి పై భౌతిక దాడులకు పాల్పడడంతో ఈ విషయంపై ఈవో బాలాజీ శర్మ గంగ శ్రీనివాస్, సార్ల విజయ్ కుమార్, అంజయ్య లను వివరణ కోరుతూ మెమోలు జారీ చేశారు. ఆలయ చరిత్రలో ఏనాడు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఉద్యోగులు పరస్పర భౌతిక దాడులకు దిగడం పై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 834 మంది ఉపాధ్యాయుల బదిలీ

తెలుగు మీడియం-529, ఉర్దూ -39, కన్నడం ఇద్దరు

834 మందికి బదిలీ ఉత్తర్వులు జారీ: డీఈఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిది

జిల్లాలో లోకల్‌బాడీ యాజమాన్యం కింద ఉన్న స్కూల్స్ అసిస్టెంట్లు తత్సమాన ఉపాధ్యాయ కేటగిరిలో బదిలీల ప్రక్రియ పూర్తయ్యింది. బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు ఊరట లభించింది. కొత్త ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు బదిలీ చేశారు. తెలుగు మీడియంలో529 మంది, ఉర్దూ మీడియంలో 39 మంది, కన్నడ మీడియంలో ఇద్దరు, లాంగ్వేజ్ టీచర్స్ 264 మంది కలిపి మొత్తం 834 మంది ఉపాధ్యాయులు బదిలీ ఉత్తర్వులు పొందారు. ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం తెలుగు మీడియం 46 మంది, కన్నడ మీడియం ఇద్దరు కలిపి మొత్తం 48 మంది, స్కూల్స్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) 117 మంది, స్కూల్ అసిస్టెంట్ (మాథమెటిక్స్) తెలుగు మీడియం 142, ఉర్దూ మీడియం పది మంది కలిపి మొత్తం 152 మంది, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) 82 మంది, స్కూల్ అసిస్టెంట్ (ఉర్దూ) ముగ్గురు, స్కూల్ అసిస్టెంట్ (బయోసైన్స్) తెలుగు మీడియం 87 మంది, ఉర్దూ మీడియం పది మంది మొత్తం 97 మంది, స్కూల్ అసిస్టెంట్ (హింది) 62 మంది, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) తెలుగు మీడియం 14 మంది, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) తెలుగు మీడియం 137 మంది, ఉర్దూ మీడియం 12 మంది మొత్తం 149 మంది, స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్) తెలుగు మీడియం 103 మంది, ఉర్దూ మీడియం 7 మంది కలిపి మొత్తం 110 మంది బదిలీ అయ్యారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 834 మంది ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

అంగన్వాడీలపై ఓ విలేకరి వేధింపులు

ఫిర్యాదు చేసిన సీఐటీయూ

క్షమాపణ కోరడంతో ఫిర్యాదు వెనక్కి



నవతెలంగాణ-నార్సింగి

అంగన్వాడీ టీచర్లు, ఉద్యోగులను వేధిస్తున్న విలేఖరిపై చర్య తీసుకోవాలని ఐసీడీఎస్, అంగన్వాడీ ఉద్యోగులు, సీఐటీయూ నాయకులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ.. నార్సింగి మండలంలో ఓ పత్రికలో విలేఖరిగా పనిచేస్తున్న రాఘవ.. తరుచుగా అంగన్వాడీ కేంద్రాల్లోకి వచ్చి రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. అంతేకాకుండా, తనకు ప్రతి నెలా రెండు వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, నిరాకరించిన వారిపై తప్పుడు వార్తలు రాస్తూ ఇబ్బంది పెడుతూ, ఉన్నతాధికారుల నుంచి మెమోలు ఇప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వేజర్‌తో కూడా అసభ్యంగా మాట్లాడుతూ టీచర్లపై ఒత్తిడి తీసుకు రావాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇతని వేధింపులను తట్టుకోలేక బదిలీ చేసుకుని వెళ్లిపోయారని తెలిపారు.

కాగా, విలేకరులపై ఫిర్యాదు చేయడంతో.. ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బాలమణి.. విలేకరితో చర్చలు జరిపేందుకు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఉద్యోగులు, అంగన్వాడీ ఉద్యోగులు, సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బాలమణితో ఎస్ఐ మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్‌తో అసభ్యంగా మాట్లాడి బెదిరింపులకు పాల్పడటమే కాకుండా, ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి అతనిపై దాడి చేసినట్టు తప్పుడు ఫిర్యాదు చేశారని అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. అతని వేధింపులు ఇక భరించలేమని, పోలీసులు అతనిపై చర్య తీసుకోవాలనే ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో విలేఖరి రాఘవ తన తప్పును ఒప్పుకుని, మళ్ళీ ఇలా జరగదని హామీ ఇచ్చి, క్షమాపణలు కోరడంతో వారు ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. ఎక్కడైనా, ఎవరైనా కార్మికులను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని ఈ సందర్భంగా బాలమణి అన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



నవ తెలంగాణ-సిద్దిపేట

భవన నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన, గాయపడిన కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద బీమా పాలసీని పెంచాలని బీఎస్ఆర్ కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు గాయపడినా తక్షణ సాయం కింద వారికి రూ.5 లక్షలతోపాటు, కోలుకునే వరకు నెలకు రూ.5 వేల సాయం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం రూ.10 లక్షల ప్రమాద బీమా వర్తింప చేసిందన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులపై ప్రత్యేక చొరవ తీసుకొని బీమాను తీసుకురావాలని కోరారు. గతంలో రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భవన నిర్మాణ కార్మికుల పక్షాన వినతిపత్రం అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్న సమయంలో అనేక ప్రమాద సంఘటనలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వం కార్మికులను విస్మరించడంతో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్, సుతారి సంఘం అధ్యక్షుడు తోట్ల నర్సింలు, సెంట్రింగ్ అధ్యక్షుడు కోటగిరి పరుశరాములు, సుతారి సంఘం కోశాధికారి తోట్ల కిషన్, సెక్రటరీ ధరిపల్లి ఎల్లయ్య, తలారి ఎల్లం, సుతారి రంగం, ఉల్లిగడ్డల పెద్ద రంగయ్య లు పాల్గొన్నారు.

'మొక్కు'బడి బాట



- గతేడాది కంటే తక్కువ మంది చేర్పింపు
- అంగన్వాడీ పిల్లల్ని వంద శాతం చేర్పించని వైనం
- సంగారెడ్డిలో 8 వేలు..మెదక్‌లో 7 వేలు.. సిద్దిపేటలో 5 వేల మందే
- పిల్లల చేర్పింపు కొనసాగుతుంది: వెంకటేశ్వర్లు, డీఈఓ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బడిబాట కార్యక్రమం

జూన్ 6 నుంచి 19 వరకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట కార్యక్రమం నిర్వహణ కోసం సంగారెడ్డి జిల్లాకు రూ.12.14 లక్షలు, మెదక్ జిల్లాకు రూ.8.68 లక్షలు, సిద్దిపేట జిల్లాకు రూ.9.13 లక్షల నిధుల్ని విడుదలు వచ్చాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 1981 ప్రాథమిక, 426 ప్రాథమికోన్నత, 588 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిల్లో విద్యార్థుల్ని చేర్పించే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఊర్లో బడి ఈడు పిల్లలున్న ఇళ్లు తిరిగి తల్లిదండ్రులకు నచ్చచెప్పి పిల్లల్ని బడిలో చేర్పించాలి. అంగన్వాడీ సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన పిల్లలందర్నీ స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించాలి. ప్రయివేట్ స్కూల్స్‌కు వెళ్తున్న విద్యార్థుల్ని గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ స్కూళ్లో చేరేలా చేయాలి.

సర్కార్ బడుల్లో మెరుగైన సదుపాయాలు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలున్నాయి. సదుపాయాలతో పాటు నైపుణ్య కల్గిన ఉపాధ్యాయులున్నారు. ఉత్తమమైన బోధనా పద్ధతులున్నాయి. అయినా కానీ..! ప్రభుత్వ పాఠశాలల్లో ఆశించిన మేరకు అడ్మిషన్లు రాకవడంలేదు. సంగారెడ్డి జిల్లాలో 817 ప్రాథమిక, 186 ప్రాథమికోన్నత, 211 ఉన్నత పాఠశాలలు కలిపి 1214 ప్రభుత్వ స్కూల్స్ ఉన్నాయి. వీటిల్లో లక్షా 20 వేల మంది మాత్రమే విద్యనభ్యసిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 567 ప్రాథమిక, 112 ప్రాథమికోన్నత, 234 ఉన్నత పాఠశాలలున్నాయి. మెదక్ జిల్లాలో 597 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 143 ఉన్నత పాఠశాలున్నాయి. ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, కావాల్సిన నోట్ బుక్స్‌ను కూడా ఉచితంగా అందజేస్తున్నారు. ఏడాదికి రెండు జతల యూనిఫామ్స్ కుట్టించి పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం భోజన వసతి కలదు. పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు మూడు నెలల పాటు అదనంగా ఒక గంట పాటు స్టడీ అవర్ నిర్వహిస్తూ చదవిస్తున్నారు. ఉదయం వచ్చిన విద్యార్థులు సాయంత్రం పూట అదనంగా పాఠశాలలో ఉంటున్నందున స్థానికంగా కంపెనీలు, ఇతరుల సహకంతో స్నాక్స్ కూడా సమకూరుస్తున్నారు. డీఎస్సీ సెలక్షన్ ద్వారా నియమించబడిన నైపుణ్యం కల్గిన స్కూల్ అసిస్టెంట్స్, ఎస్‌జీటీ, తెలుగు, హిందీ, ఉర్దూ, కనడ భాషా పండింతులు, పీఈటీ వంటి ఉపాధ్యాయులున్నారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యా క్యాలెండర్ విడుదల చేసి అత్యుత్తమైన బోధనా పద్ధతుల్ని అనుసరిస్తున్నారు. మరో పక్క సకల సదుపాయాల్ని కల్పించబడుతుంది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ స్కూల్స్‌లో 12 రకాల మెరుగైన సదుపాయాల్ని కల్పించబడుతుంది. రక్షిత మంచినీరు, సరిపడ మరుగుదొడ్లు, నీటి వసతి, ఆట స్థలాలు, ఆట వస్తువులు, ప్రయోగశాల, అదనపు తరగతి గదులు, ప్రహరీ, భవనాలకు కలర్లు, కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్‌ల బోధన కోసం ప్రొజక్టర్లు, సరిపడ పర్నీచర్, వసతి గదులు ఇలా అనేక సదుపాయాలున్నాయి.

> **బడిబాట**
> కాస్త మొక్కుబడి బాటైంది. బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించే కార్యక్రమాన్ని మమా అనిపించారు. కలెక్టర్లు వెళ్లిన చోట అదావుడి చేసి మిగతా చోట్ల పట్టించుకున్నదిలేదు. కార్పొరేట్‌కు ధీటుగా సర్కార్ బళ్లు తయారవుతున్నాయి. పుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, నైపుణ్యం కల్గిన ఉపాధ్యాయులు, ఉత్తమ బోధన పద్ధతులు ఇన్ని సదుపాయాలున్న సర్కార్ స్కూల్స్‌లో పిల్లల్ని చేర్పించే పని మాత్రం నామమాత్రంగానే సాగుతుందనే చెప్పాలి. ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో పిల్లల్ని చేర్పించే బాధ్యతను ఆ స్కూల్స్ ఉపాధ్యాయులు సీరియస్‌గా తీసుకోవట్లేదనే వాదన ఉంది. అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసిన వాళ్లను వంద శాతం ప్రభుత్వ స్కూల్స్‌లో చేర్పించిన పరిస్థితిలేదు. బడిమానేసిన పిల్లల్ని తిరిగి చేర్పించింది కూడా తక్కువే.

జిల్లా	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	నిధులు	చేరిన విద్యార్థులు
సంగారెడ్డి	817	186	211	రూ.12.14	8112
మెదక్	597	128	143	రూ.8.68	7187
సిద్దిపేట	567	112	234	రూ.9.13	5541
మొత్తం	1981	426	588	రూ.29.95	21840

గతేడాది కంటే తక్కువే

బడిబాట కార్యక్రమంలో చేరిన విద్యార్థుల సంఖ్యను బట్టి చూస్తే గతేడాది కంటే ఈ సారి తక్కువ మందే చేరారు. సంగారెడ్డి జిల్లాలో ఈ ఏడాది బడిబాట కార్యక్రమంలో 8112 మంది విద్యార్థులు బడిలో చేరారు. గతేడాది మాత్రం 10114 మంది విద్యార్థులు బడిబాటలో చేరారు. ఈ సారి ఒకటో తరగతిలో 3500 మంది, మిగతా వాళ్లంతా వివిద తరగతుల్లో చేరారు. బడిబాటలో చేరిన ఈ సారి ప్రయివేట్ స్కూల్స్ విద్యార్థులు 642 మంది ప్రభుత్వ బడిలో చేరగా గతేడాదిలో ప్రయివేట్ విద్యార్థులు 2 వేల మంది ప్రభుత్వ బడిలో చేరారు. అంగన్వాడీ సెంటర్‌లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన విద్యార్థుల్లో వంద శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరల్సి ఉండగా సగం మందే చేరారు. మిగతా వాళ్ల ప్రయివేట్ స్కూల్ బాట పట్టారు. మెదక్ జిల్లాలో ఈ ఏడాది బడిబాట కార్యక్రమంలో 7187 మంది విద్యార్థులు ప్రభుత్వ సూల్స్‌లో చేరారు. వీరిలో ఒకటో తరగతిలో 3250 మంది వరకు ఉన్నారు. గతేడాది కంటే ఈ సారి తక్కువ మందే బడిలో చేరారు. సిద్దిపేట జిల్లాలో ఈ ఏడాది 5541 మంది విద్యార్థులు బడిబాట కార్యక్రమంలో చేరారు. అంగన్వాడీ సెంటర్స్ నుంచి 3093 మంది, ప్రయివేట్ పాఠశాలల నుంచి 356 మంది, కొత్తగా 203 మంది, రెండు నుంచి పదో తరగతిలో 1889 మంది విద్యార్థులు బడిబాటలో చేరారు. గతేడాదిలో చేపట్టిన బడిబాటలో 5043 మంది విద్యార్థులు చేరారు.

పిల్లల చేర్పింపు కొనసాగుది

: వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి

బడిబాట కార్యక్రమంలోనే కాదు విద్యార్థులు చేర్పింపు ప్రక్రియ కొనసాగుద్ది. ఇప్పటికే 8112 మంది విద్యార్థులు చేరారు. ఇంకా విద్యార్థుల్ని చేర్పించే ప్రక్రియ కొనసాగుతుంది.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు. వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను, గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పాలనాధికారి రెహమాన్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో వంటలు చేయడం ఇబ్బందిగా మారిందని, వెంటనే బిల్లును చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వెయ్యి రూపాయలు మాత్రమే ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.2000లను బడ్జెట్ లేదనే సాకుతో ఇవ్వడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.2000ల వేతనాన్ని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారంగా వెంటనే జీవో ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెలా రూ.10 వేలు వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాలసయ్య, మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ బాలలక్ష్మి, యూనియన్ నాయకులు రాజమణి స్వప్న స్వరూప లక్ష్మి కనకవ్వ పద్మ తదితరులు పాల్గొన్నారు.

బిబో పరిశ్రమ కార్మికులకు వేతనాలు పెంచాలి

- వేతనాలు అడుగుతే బెదిరింపులకు దిగుతున్న యాజమాన్యం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి



బిభో పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వంర్యంలో స్థానిక డీసీఎల్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. వేతనాలు నెలనెలా రాకపోవడంతో ఇబ్బంది పడుతున్న కార్మికులు.. వేతనాలు అడిగితే యాజమాన్యం బెదిరింపులకు దిగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ను సకాలంలో ఇవ్వకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బిభో పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. 20ఏండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటివరకు వేతనాలు పెంచకపోవడం చాలా దారుణమన్నారు. కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వాలని కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీసీఎల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, జరీనా, ఎల్లయ్య, సరిత, సుజాత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ గుర్తింపు దిశగా మంజీర వన్య ప్రాణుల అభయారణ్య కేంద్రం

- జీవవైవిధ్యం కలిగిన చిత్తడి నేలగా గుర్తింపు
- నీటిలో, భూమిలో నివసించే పశుపక్ష్యాదులు, జంతువులకు ఉత్తమమైన ప్రదేశం .
- సంగారెడ్డి జిల్లాకు అరుదైన గౌరవం.
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరా వన్యప్రాణుల అభయారణ్య కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నావని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీర వన్యప్రాణుల కేంద్రాన్ని డీఎఫ్ఓ శ్రీధర్ రావు, ఈఎఫ్ఎస్‌టీ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ప్రశాత్ జి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, శాస్త్రవేత్తలు, పక్షుల పరిశీలకులు, మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీని సందర్శించారు. మంజీరా నుంచి సింగూర్ డ్యాం వరకు మంజీరా రివర్‌లో మొత్తం 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉందని, ఈ నీటి ప్రదేశంలో తొమ్మిది ద్వీపాలు ఉన్నాయి, ఇవి పడవ ద్వారా తప్ప , ఇతర మార్గాల ద్వారా చేరుకో లేమని తెలిపారు . అక్కడ పెద్ద జంతుజాలానికి నివాసంగా ఆప్రాంతం ఉందన్నారు. అభయారణ్యం సరిహద్దు నుంచి 1000మీటర్ల వరకు ఎకోసెన్సిటివ్ జోన్ నోటిఫై చేయబడిందన్నారు. మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జివవైవిధ్యం ఉండడం వల్ల రాంసర్ సైట్‌గా ప్రకటించే అవకాశాన్ని అంచనా వేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు, శ్రీరామరెడ్డి ఈ అభయారణ్యంలో లభ్యమయ్యే జంతుజాలం వైవిధ్యాన్ని వివరించారు. ఈ అభయారణ్యంలో దాదాపు 303 రకాల పక్షులు తమ నివాసాలను కలిగి ఉన్నాయని, వాటిలో 117 కంటే ఎక్కువ జాతులు వలస వచ్చాయన్నారు. ఈ సరస్సులోని ప్రతి ఏవియన్ జంతుజాలం వైవిధ్యం, దేశంలోని ఇతర రామ్‌సర్ సైట్‌ల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు. జంతుజాలం కాకుండా 14 జాతుల ఉభయచరాలు, 57 జాతుల చేపలు, 32 రకాల సీతాకోకచిలుకలు, 25 అకశేరుకాలు, 25 ఆర్కినిడ్‌లు, 28 ఓడొనేట్స్, 31 సరీసృపాలు ఈ అభయారణ్యంలో నివసిస్తాయి, ఇది రాంసర్ కింద జాబితా చేయడానికి ఈ అభయారణ్యం ఖచ్చితంగా అర్హత పొందుతుందని పర్యటన బృందానికి కలెక్టర్ వివరించారు. రామ్‌సర్ కింద మంజీరా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని సిఫార్సు చేయడం పట్ల సందర్శకుల తాకిడి పెరిగి మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మా భూములు మాకు ఇప్పించండి

జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్న బాధితులు

నవ తెలంగాణ- నిజాంపేట్



మండల పరిధిలోని కే.వెంకటాపూర్ గ్రామానికి చెందిన 169 ,170 సర్వే నెంబర్లలో మొత్తం 12.20 ఎకరాల భూమి 1975 సీలింగ్ యాక్ట్ ప్రకారం భూమి కొనుగోలు చేసి గ్రామ దళిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున భూ పంపిణీ చేయడం జరిగింది. ఈ భూమికి సంబంధించిన కొంతమంది కాస్తులో ఉన్నారు. రాళ్లు, రప్పల భూమి కాబట్టి కాస్తు చేయలేకపోయారు గత ప్రభుత్వం ధరణి పోర్టల్ యాప్ వల్ల ఆ భూమి విక్రయించిన వారి పైన నూతన పాస్ బుక్కులు రావడం జరిగింది. భూ పంపిణీ చేసిన సర్టిఫికెట్లు ఉన్న దళితులు సాగు చేయడానికి ఆ భూమిలోకి వెళ్తే దళితులపై కొంతమంది దౌర్జన్యం చేస్తూ పోలీసులతో కేసులు పెట్టిస్తామని బెదిరిస్తూ ఆ భూమిని అన్యాక్రాంతం చేసుకున్నారని బాధితులు ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో టీఎస్ ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో బాధితులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, జనగామ స్వామి, బాధితులు పాల్గొన్నారు.

సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన మల్లన్నసాగర్ బాధితులు

నవతెలంగాణ-తొగుట : సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని మల్లన్న సాగర్ ముంపు బాధితులు కలిసారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ముంపు గ్రామాలైన మల్లన్నసాగర్ ముంపు బాధితులు సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసి ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన సమస్యల గురించి వివరించారు. గతంలో ఉన్న ప్రభుత్వం ప్రాజెక్టుకు నిర్మాణ సమయంలో తమ గ్రామాలను మల్లన్న సాగర్ నిర్మాణం కోసం భూసేకరణ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం భూములపై రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రైతు రుణ మాఫీ కాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2016 సంవత్సరంలో ప్రాజెక్టు నిర్మాణం కోసం భూసేకరణ చేసిందని గుర్తు చేశారు. అప్పటి వరకు ఉన్న రైతుల రుణాలను ఏఒక్క రైతుకు మాఫీ చేయలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు గ్రామాల రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన వేం నరేందర్ రెడ్డి ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లన్నసాగర్ భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



జీవో 17ను రద్దు చేయాలి

- ప్రతినెలా 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేయాలి
- ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్ : ఆసరా పెన్షన్‌లకు ఆదాయ పరిమితి విధించే జీ.ఓ 17ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న వికలాంగుల పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌డీఓకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా డివిజన్ అధ్యక్షుడు నర్సింహులు మాట్లాడుతూ.. గత రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధించేందుకు జీవో 17ను విడుదల చేసిందన్నారు. ఈ జీవో అమలైయితే 3 ఎకరాల వ్యవసాయ భూమి, స్వంత ఇల్లు, వాహనాలు, ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి పారితోషకం తీసుకుంటున్న వాళ్లకు పెన్షన్స్ రద్దు అవుతాయన్నారు. ఈ జీవో వికలాంగుల పాలిట శాపంగా మారుతుందన్నారు. అందుకే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో కొత్త పెన్షన్స్ కోసం వేలాది మంది దరఖాస్తూ చేసుకుని 6 నెలలు గడుస్తున్నా.. ఇప్పటికి మంజూరు చేయలేదన్నారు. ప్రతీ నెల 5వ తేదీలోపు పెన్షన్స్ లబ్దిదారులకు పంపిణి చేయాల్సి ఉన్నప్పటికీ.. నెల చివర్లో పెన్షన్స్ పంపిణీ చేస్తున్నారన్నారు. దాంతో పెన్షన్స్‌పై ఆధారపడిన వృద్దులు, వికలాంగుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం కేటాయించాలనే జీవో 1ని పటిష్టంగా అమలు చేయాల న్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో వికలాం గులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకా ల్లో వికలాంగులు పొందే సాధారణ లబ్దిలో 25 శాతం అదన ంగా ఇవ్వాలనే ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లలో 6.25 లక్షలు ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కుమార్, రాజు, వాజిద్, శివరాజ్, మచెందర్ తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్ పోలీస్ స్టేషన్‌ను జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషను లో కేసులు జరిగిన పలు రికార్డులను పరిశీలించారు. కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా పెట్టాలన్నారు. సరిహద్దుల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రేజితంల్ సిద్ధివినాయక ఆలయాన్ని డీఎస్పీ పర్యవేక్షించారు. తనిఖీలో జహీరాబాద్ రూరల్ సీఐ నహిమెద్దీన్, ఎస్సై రామునాయుడు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నూతన విద్యా విధానంపై జాతీయ సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

సహారా ఆర్గనైజేషన్ విద్య, ఆరోగ్యం, నూతన విద్యా విధానంపై జాతీయ సదస్సును ఐఐటి హైదరాబాద్‌లోని ఆడిటోరియంలో డైరెక్టర్ బివి మూర్తి, డైరెక్టర్ సహారా శంకర్ మటం సోమవారం ప్రారంభించారు. ఈ సదస్సు అభ్యాసం, విభిన్న సూచనల కోసం యూనివర్సల్ డిజైన్ ప్రధానాంశంగా సాగింది. భారతదేశం అంతటి నుంచి 100 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సు రెండ్రోజుల పాటు నిర్వహించనున్నారు. సహారా ప్రయత్నాన్ని ద డైరెక్టర్ బివి మూర్తి అభినందించారు. సంగారెడ్డిలోని సహారా నుంచి వికలాంగ చిన్నారులు ఉచితంగా ఆరోగ్య వైద్య సేవలు పొందవచ్చని శంకర్ మటం తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఓ వ్యక్తికి మేజిస్ట్రేట్ కోర్టు మూడ్రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా పోలీసు ఉన్నతాధికారి రూపేష్ ఆదేశాలతో సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, సిబ్బంది సంగారెడ్డి పాత బస్టాండ్ దగ్గర ఆదివారం వాహన తనకి చేపట్టారు. ఈ క్రమంలో పోతిరెడ్డిపల్లి-సంగారెడ్డికి చెందిన మొహినోద్దీన్ మద్యం సేవించి.. ఆటో నడుపుతూ పట్టుబడ్డాడు. దాంతో అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి, ఆటోను స్టేషన్‌కు తరలించారు. అతడిని సంగారెడ్డి జిల్లా మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా.. మొహినోద్దీన్‌కు రూ.2000 జరిమానాతో పాటు.. మూడ్రోజుల జైలు శిక్షను మెజిస్ట్రేట్ విధించింది.

ఎంపీని కలిసిన మైనార్టీ నాయకులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్‌ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మైనార్టీ మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించారు. జహీరాబాద్ ఎంపీగా గెలిపించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సురేష్ షెట్కర్ కృతజ్ఞతలు తెలిపారు. మిర్జాపూర్(బి) గ్రామంలో మంచి మెజార్టీ రావడంతో వారిని అభినందించారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, వైస్ ఎంపీపీ గౌసోద్దీన్, షఫీయోద్దిన్, రఫీయోద్దీన్ తదితరులు ఉన్నారు.

తప్పిపోయి వచ్చిన బాలుడు..



పోలీసులకు అప్పగించిన స్థానికులు

నవతెలంగాణ-సంగారెడ్డి

తప్పిపోయి సంగారెడ్డికి వచ్చిన ఓ ఏడేండ్ల బాలుడు.. ప్రభుత్వాసుపత్రి ఎదుట ఏడుస్తూ ఉండడాన్ని గమనించిన స్థానికులు.. ఆ బాలుడిని పోలీసులకు అప్పగించారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రి ఎదుట ఓ బాలుడు ఏడుస్తూ ఉండడాన్ని గమనించిన స్థానికులు.. అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే తమది హైదరాబాద్ మల్లిగొండ అని.. తండ్రి పేరు ఆరిఫ్‌గా ఆ బాలుడు చెబుతున్నట్టు ఎస్ఐ చెప్పారు. బస్ ఎక్కి సంగారెడ్డి వచ్చినట్టు ఆ బాలుడు చెబుతున్నాడన్నారు. ఎవరికైనా సమాచారం తెలి స్తే.. 8712656718,8712661830ద్వారాపోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మంగంపేట సమస్యలపై ఆర్డీవోకు వినతి



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో గల పలు సమస్యలపై సంగారెడ్డి ఆర్డీఓకు ఆ గ్రామ ప్రజలు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నెంబర్ 55 భూముల్లో పురాతనమైన వెంకటేశ్వర ఆలయం కూల్చివేత, డంప్‌యార్డ్ కూల్చివేత, ఊట్ల మంగంపేట లింకు రహదారి, పల్లె ప్రకృతి వనం తదితర సమస్యల గురించి వినతిపత్రంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రుణమాఫీ సాధ్యం



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతు రుణమాఫీ సాధ్యమని జిన్నారం ఎంపీపీ డి.రవీందర్ గౌడ్ అన్నారు. గుమ్మడిదల రైతు సంఘం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘం అధ్యక్షులు పి మోహన్ రెడ్డి చేతుల మీదుగా గాంధీ విగ్రహానికి సోమవారం పూలమాలవేశారు. రైతు రుణమాఫీకి మంత్రివర్గ ఆమోదం పొందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తున్నదన్నారు. ఓ పక్క గత ప్రభుత్వ పాలకులు చేసిన అప్పులు తీర్చుకుంటూనే.. మరోపక్క ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కూడా అందజేస్తున్నదన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సవాల్ విసిరిన మాజీ మంత్రి.. తన సవాల్‌కు కట్టుబడి రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, మద్ది ప్రతాప్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, మద్ది వీరారెడ్డి, ఎంపిటిసిలు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, పెంటారెడ్డి, మండలి తులసీదాస్, తుడుము శ్రీనివాస్, జింక గోపాల్, సిహెచ్ రామా గౌడ్, ఆకుల ఆంజనేయులు, కుమ్మరి వెంకటేష్, సురభి కుమార్ గౌడ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గంగ్వార్ శివారులో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ వైరు తగిలి ఆదివారం రోజున రెండు మేకలు మృత్యువాత పడిన విషయం విధితమే. నవ తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన ఈ వార్తకు విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి.. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ చర్యలను సోమవారం చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె వేయడంతోపాటు, ఎర్తింగ్ వైరును సరిచేశామని విద్యుత్ ఏఈ అర్జున్ తెలిపారు. కాగా మేకలు మృత్యువాత పడిన బాధితుడి ఫిర్యాదుతో నష్టపరిహారం కోసం జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక పంపించామన్నారు.


అప్రమత్తతోనే వ్యాధులు దూరం



నవతెలంగాణ-న్యాల్‌కల్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలని మామిడ్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటు వ్యాధులు సోకకుండా ఇంటింటికీ ప్రజలను చైతన్యం చేయాలని సిబ్బందికి చెప్పారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధుల నేపథ్యంలో మామిడ్గిలో వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.

అంగారక చతుర్థికి ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో నేడు(మంగళ వారం) జరిగే అంగారక చతుర్థికి ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. అంగారక సంకట చతుర్థి మంగళవారం ప్రత్యేక రోజు కావడంతో.. భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. భక్తుల సౌకర్యార్థం టెంట్లు, శ్రీఘా, లఘా, ఉచిత ప్రత్యేక దర్శనాల కోసం టికెట్ల కౌంటర్ ఏర్పాటు చేశారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ, ఎస్ఐలు, 80 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు హద్నూర్ ఎస్సై రామునాయుడు తెలిపారు. కాగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఆర్టీసీ బస్సులు నడిపించాలని స్థానికులు కోరుతున్నారు.

ఏం తినేటట్టు లేం..

- విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలు
- రూ.200కు చేరువలో పచ్చిమిర్చి.. టమాటో కిలో రూ.100
- పెరిగిన ధరలతో ప్రజల్లో ఆందోళన



నవతెలంగాణ-ఝరాసంగం

కూరగాయల ధరలు సామాన్యుడు కొనే పరిస్థితి లేకుండా పోయింది. పెరిగిన ధరల వల్ల కిలో కొనేవారు.. పావు కిలోతో సరిపెట్టుకుంటున్నారు. మార్కెట్‌లో కంటే ఎంతో కొంత తక్కువ ధరకు లభిస్తాయని.. సంతకు వస్తే అక్కడ కూడా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పండించే రైతుకు ఎంత వరకు గిట్టుబాటు ధర లభిస్తుందో గానీ.. పెరిగిన ధరలతో దళారులు మాత్రం బాగుపడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో కూరగాయలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

సామాన్యుడు రూ.500 తీసుకుని మార్కెట్టుకు వెళ్తే పట్టుమని నాలుగు రకాల కూరగాయలు కొనలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మార్కెట్‌లో టమోటా ధర విపరీతంగా పెరిగింది. పచ్చిమిర్చి ధర ఘాటెక్కి తనను ముట్టుకోవద్దంటోంది. ఇలా ప్రతీ కూరగాయ సామాన్యుడి నడ్డీ విరుస్తున్నది. కనీసం పచ్చడి మెతుకులు తిందామనుకుంటే పచ్చిమిర్చి ధర రూ.200 చేరువలో అందనంత ఎత్తులో ఉన్నది. నెల కిందట రైతులకు గిట్టుబాటు ధరలు లేక టమోటాలను రోడ్లపైనే పారే వేసి వెళ్లేవారు. ఇటీవల టమోటా ధర బాగా పెరగడంతో ఇదే అదునుగా దళారీలు సొమ్ము చేసుకుంటూ అధిక ధరలకు విక్రయించడం మొదలుపెట్టారు. ఇదేమిటి అంటే కూరగాయల సాగు తగ్గిందని.. ధరలు పెరిగాయంటూ చెప్పి సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. ఇంతకు ముందు టమోటా ధర రూ.10, 20 ఉండగా.. నేడు ఏకంగా రూ.100 ను దాటింది. నిత్యం వంటకాల్లో టమోటా అవసరం తప్పదు కాబట్టి ఎంత ధర ఉన్నప్పటికీ ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. వంకాయలు గతంలో కిలో రూ.20 నుంచి రూ.40 ఉండగా నేడు అమాంతంగా రూ.60 నుంచి రూ.80 పలుకుతున్నది. మునగ కిలో రూ.120కి విక్రయిస్తున్నారు. నిత్యం కూరల్లో ఉపయోగించే ఉల్లిపాయలు కూడా గతంలో రూ.25 ఉండగా నేడు ఒక్కసారిగా రూ.50కు చేరింది. వీధి దుకాణాల్లో కిలో రూ.60 చొప్పున అమ్ముతున్నారు. బీరకాయలు ధరలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేకున్నా సెంచరీ కొట్టింది. ఇక పచ్చి మిరపకాయల మాట ఎత్తుకుంటే కిలో రూ.200 చొప్పున అమ్మకం సాగిస్తున్నారు. ఇదేమిటి అంటే ఈసారి పంట తక్కువగా ఉందని, గిరాకీ బాగా పెరిగిందని దుకాణదారులు చెప్పడం గమనార్హం. బెండకాయ రూ.100, క్యారెట్ రూ.100, చిక్కుడు రూ.80, పచ్చి మిర్చి రూ.160, బీంకాయ 100, బీట్రూట్ రూ.100, రూ.100, తీపి గుమ్మడి రూ.40, క్యారెట్ కిలో 60, ముల్లంగి కట్ట రూ,20, కాకంకాయ రూ.120, బీన్స్ రూ.200 చొప్పున విక్రయిస్తున్నారు. ఇక ఆకుకూరల ఆరోగ్యానికి ఎంతో మంచివని వైద్యులు చెబుతుండగా.. వాటినైనా కొనుగోలు చేస్తామనుకుంటే ఎంతటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఏ ఆకు కూర కట్ట తీసుకున్నా రూ.30 ఉంటున్నది. ముఖ్యంగా మెంతి ఆకు, పాలకు, చుక్కాకు, గోంగూర, చింతాకు వంటివి వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక ఆదివారం వస్తే మాంసంలోకి కచ్చితంగా వాడే పుదీనా, కొత్తిమీర, అల్లం వంటివి ధరలు విపరీతంగా పెరిగాయి. ఏది ఏమైనప్పటికీ ధరల నియంత్రించడంలో ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఇది ఇలా ఉంటే మండల పరిధిలో నిర్వహించే పలు సంతల్లో ధరలను నియంత్రించాల్సిన అధికారులు ఏ ఒక్కరూ మార్కెట్ వైపు చూసిన పాపాన పోలేదు. కూరగాల తూకాల్లోనూ మోసం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధితాధికారులు రైతు బజార్లలో, మార్కెట్లలో సందర్శించి కూరగాయల ధరలు తగ్గించాలని పలువురు కోరుతున్నారు.



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజావాణిలో 75 అర్జీలు..

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాలకు చెందిన 75 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్‌లో, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ చేయాలని.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రభుత్వ కార్యాలయలలో ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో 75 అర్జీలకుగాను ధరణి, రెవిన్యూ శాఖ కు సంబంధించినవి 40 కాగా.. పెన్షన్, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి 35వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు, చంద్రశేఖర్డి, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్టీ సెల్ వైస్‌చైర్మెన్‌గా నాగు చవాన్

- మంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న నాగు చవాన్..



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్‌తాండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు చౌహాన్‌ను ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ వైస్‌చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారంఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం నాగు చౌహాన్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని పలు తాండాల్లో ప్రజలు అనుభవిస్తున్న సమస్యలపై ఎన్నో న్యాయ పోరాటాలు చేశానన్నారు. ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న సందరంగా.. ఆదివాసి కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మెన్ రామావత్ రాంచందర్, రాష్ట్ర చైర్మెన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజా నర్సింహాల ఆదేశాలతో కోహిర్ మండల ఎస్టీ సెల్ చైర్మెన్‌గా తనను నియమించారన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సమయపాలన పాటించి పార్టీ కోసం పనిచేస్తానని హామీనిచ్చారు. ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మెన్ రామావత్ రాంచందర్, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులకు, గిరిజన కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ, నాయకులకు నాగు చవాన్ కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల నిర్లక్ష్యం వల్లే వరుస చోరీలు



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో పోలీసుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని ఆ గ్రామస్తులు ఎస్పీ రూపేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏప్రిల్ 18 తారీకు నుంచి 5 ఇండ్లలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. దొంగతనం జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ.. రెండు నెలల నుంచి దర్యాప్తు పేరుతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. మైబు ఇంట్లో, షరీపాబి ఇంట్లో 8 తులాల బంగారం, 30 తులాల వెండి, 3 లక్షల రూపాయలు దొంగతనం కాగా... మంత్రిగారి సత్తెమ్మ ఇంట్లో చొరబడి ఆమె గొంతు నులిమి చంపుతామని బెదిరించి దొంగతనానికి పాల్పడ్డ గుర్తు చేశారు. మాజీ సర్పంచ్ సదా గౌడ్ ఇంట్లో రూ.50వేల దొంగతనం జరిగిందన్నారు. . జూన్ 4వ తేదీన చాకలి చంద్రయ్య ఇంట్లో 10తులాల బంగారం, రూ.2 లక్షలు, 1కిలో వెండి దొంగిలించారు. దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తుల ఆచూకీ వివరాలు, సీసీ ఫుటేజ్ ఆధారంగా గుర్తింపులను పోలీసులకు అందజేశామన్నారు. ఆ వ్యక్తులను విచారణ చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు



నవతెలంగాణ-రామచంద్రాపురం

బస్తి దర్శన్‌లో భాగంగా ఎల్.ఐ.జి కాలనీ మరియు విద్యుత్ నగర్ కాలనీల్లో సోమవారం జలమండలి మరియు బల్దియా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి భారతి నగర్ కార్పొరేటర్ సింధు పర్యటించారు. ఎల్ ఐ జీలో ఎలక్షన్ కోడ్ వలన ఆలస్యమైన సుమారు రూ.51 లక్షల విలువ చేసే సీసీరోడ్ల పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యుతనగర్ కాలనీ లో కొత్తగా తెల్లాపూర్ మున్సిపాల్టీ వారు వేస్తున్న డ్రైనేజీ లైన్‌తో అన్నమయ్య ఎన్‌క్లేవ్ కాలనీ దగ్గర ఓపెన్ సెవరేజ్ సమస్య ఏర్పడుతుందని కాలనీ సొసైటీ సభ్యులు తెలిపారు. దానికి శాశ్వత పరిష్కారం కోసం త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మెన్ లలిత సోమిరెడ్డి, కమిషనర్‌లను కలుస్తామన్నారు. బస్తి దర్శన్‌లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తావన్నారు. ఈ కార్యక్రమానికి ఇంజినీరింగ్ అధికారులు ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ అక్రం, జలమండలి ఏఈ జనార్దన్, ఎల్.ఐ జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్ శ్యముల్ జాన్, రాజలింగం, మహిళా సర్కిల్ సెక్రెటరీ సరిత, సత్యవతి, అన్నమయ్య ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కిషోర్,బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారయణ, యాదిరెడ్డి, యూసఫ్, జవిద్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వట్టినాగులపల్లి, సంగారెడ్డి-జోగిపేట-మెదక్ రైల్వేలైన్ ఏర్పాటుపై చర్యలు

- సర్వే కోసం మెదక్ ఎంపీ, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం హామీ
- రైల్వే సాధన సమితి కన్వీనర్ గంగా జోగినాథ్ గుప్త



నవతెలంగాణ-జోగిపేట

గతంలో ప్రతిపాదించిన వట్టి నాగుల పల్లి, సంగారెడ్డి-జోగిపేట-మెదక్ రైల్వేలైన్‌తో పాటు వట్టి నాగులపల్లి సంగారెడ్డి-జోగిపేట-నారాయణ ఖేడ్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వేలైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని అందోల్ నియోజకవర్గం రైల్వే సాధన సమితి కన్వీనర్, జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్ గుప్త తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు దేష్పాండే, అనంత్‌రావు కులకర్ణిలతో కలిసి దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం ఏ.శ్రీధర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావులను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. వట్టినాగులపల్లి సంగారెడ్డి-జోగిపేట-మెదక్ రైల్వే లైన్‌తో పాటు వట్టినాగులపల్లి సంగారెడ్డి-జోగిపేట-నారాయణ ఖేడ్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలంటూ గత పదిహేనేళ్లుగా ప్రతీ ఎంపీ, కేంద్ర, రాష్ట్ర మంత్రుల ద్వారా.. స్వయంగా ఢిల్లీలోని రైల్వేబోర్డు కార్యాలయాలు తిరుగుతూ, రైల్వే మంత్రులు, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు సమర్పించానన్నారు. ఎంపీ, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎంలకు వివరించానన్నారు. వారందరి సహకారంతో వట్టినాగులపల్లి సంగారెడ్డి-జోగిపేట-మెదక్ రైల్వేలైన్ కోసం సర్వే పనులకు నిధులు సైతం విడుదలయి మొదటి దాఫా సర్వే కూడా పూర్తయిందన్నారు. మరింత కృషి చేస్తే.. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే కల సాకారమౌతుందంటూ, వారిద్దరినీ కోరానన్నారు. తన విజ్ఞప్తులను సావధానంగా విన్న వారిద్దరూ సానుకూలంగా స్పందించారన్నారు. మరో మూడు నెల్ల కాలంలో రెండు రైల్వే లైనలా కోసం మరో మరు తుది సర్వేను పూర్తి చేయిస్తామని దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం ఏ. శ్రీధర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు హామీ నిచ్చారన్నారు. వారిద్దరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీ స్థలాన్ని ధారాదత్తం చేస్తే ఊరుకోం



నవతెలంగాణ-జహీరాబాద్

సొసైటీ స్థలాన్ని ధారాదత్తం చేస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజిలో గల డాక్టర్ చంద్రయ్యకు సంబంధించిన లక్ష్మీ హాస్పిటల్ స్థలం ఇప్పేపల్లి కోఆపరేటివ్ సొసైటీకి చెందిందని.. ఈ స్థలంలో 20 ఏండ్ల క్రితం వైద్యశాల నిర్మించేందుకు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు. లీజు సమయం ముగియడంతో ఆ తర్వాత మరో ఐదేండ్లు పొడిగిస్తూ అగ్రిమెంట్ చేయడం జరిగిందన్నారు. ఆ ఐదేండ్లు కూడా పూర్తయినప్పటికీ.. తర్వాత పలువురు నాయకులు గుట్టుచప్పుడు కాకుండా ఆ స్థలాన్ని పొడిగిస్తున్నట్టు తెలుస్తున్నదన్నారు. ఇది మంచి పరిణామం కాదన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న అద్దెకు.. ప్రస్తుతం వైద్యశాల యజమాన్యం చెల్లిస్తున్న అద్దెకు ఎంతో తేడా ఉందన్నారు. వసూలు చేసిన అద్దె డబ్బులు ఎక్కడికి వెళుతున్నాయని ప్రశ్నించారు. తక్షణమే లీజును పొడిగిస్తూ తీసుకుంటున్న నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. బహిరంగ వేలం వేస్తే ఎవరైనా అధిక ధరకు పలికితే వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వృథా చేస్తుంటే ఊరుకోబోమని ఈ విషయమై రైతులతో ప్రజలతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వైద్యశాల లీజుకు సంబంధించిన దస్త్రాలు కూడా సక్రమంగా లేవని అద్దె ఎవరు తీసుకుంటున్నారో తెలియడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి కూడా తీసుకు వెళ్తున్నామన్నారు.

చాప్ట(కె)లో నవగ్రహ దేవత మూర్తుల ప్రతిష్ఠ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని చాప్ట(కె) గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో నవగ్రహ దేవతల విగ్రహ ప్రతిష్టాపన సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో దత్తురెడ్డి, వార్డు సభ్యులు, నారాయణ్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్, నారాయణరెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు ఉపాధ్యాయుడి విరాళం

- రూ.25వేల చెక్కు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్‌కు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు సైనిక సంక్షేమ నిధికి విరాళం అందజేసి ఉదారతను చాటుకున్నాడు. జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్లయ్య స్వామి తన వివాహ రజతోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎంసింధులియాకు రూ.25వేల చెక్కును అందజేశారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న సైనికుల సంక్షేమానికి తన వంతుగా ఈ డబ్బులను అందజేస్తున్నట్టు మల్లయ్య స్వామి తెలిపారు. సైనిక సంక్షేమానికి విరాళం అందజేసిన మల్లయ్య స్వామి దంపతులను బ్యాంకు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ మేనేజర్ జగదీశ్ సాయిరాం,సిబ్బంది షేక్ ముక్తార్, షిండే పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ పండుగ ఉత్సవాలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మాల కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేసి బోనం పెట్టడం జరిగింది. పోచమ్మను పూజించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ పోచమ్మ పండగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం పోచమ్మ ఉత్సవాలను జరుపుకుంటామన్నారు. దాదాపు 75 కుటుంబాలు పోచమ్మ గుడి వద్దకు మాల కులస్తులందరూ వనభోజనాలకు రావడంతో పెద్ద పండుగ వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో బండారి ఎల్లయ్య, ఎల్ల స్వామి, చంద్రయ్య, గుడ్ల బాబు, టంకరి లక్ష్మణ్, టంకరి ప్రశాంత్, రాజు, భత్తుల వెంకటి, బత్తుల, దినేష్, గడ్డం రాజు, బండారి ప్రశాంత్ రమేష్, బండారి కవిత, బత్తుల లచ్చవ్వ, బత్తుల రేణుక, బండారి నరసవ్వ, యాదవ్వ, కలవ్వ, శివ తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న సర్టిఫికేట్‌ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్ ప్రవేశం కోసం సోమవారం సర్టిఫికేట్‌ల ప్రక్రియ కొనసాగుతుందని రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ జి. సూర్యనారాయణ తెలిపారు. నేటితో సర్టిఫికేట్‌ల పరిశీలన ముగుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నితిన్ పవార్, శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, రాజమౌళి, శ్రీనివాస్ కవిత, జ్యోతి, స్వామి, బాలమణి తదితరులు పరిశీలించారు.

పీఏసీఎస్ దుకాణ సముదాయాల వేలంపాట వాయిదా

పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిర్మించిన పది దుకాణాల సముదాయాన్ని 1500 మీటర్ టన్నుల ధర్మ కాంటను సంవత్సరం కాలం పాటు కిరాయికి ఇవ్వడానికి పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి అధ్యక్షతన రూ.10 వేలు దరవత్తుతో సోమవారం వేలం పాట నిర్వహించడానికి సిద్ధపడ్డారు. వేలం పాటలో పాల్గొనడానికి ఎక్కువమంది రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ అనంత రెడ్డి తెలిపారు. ఇదే వేలంపాటను జూలై ఫస్ట్ తారీకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పీఏసీఎస్, సీఈవో సిద్దయ్య, డైరెక్టర్లు మురళి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌కు చెందిన విశ్రాంతి ఉద్యోగి ప్రభు, గత రెండు రోజుల క్రితం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డిలు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హబీబ్ ఖాన్, శ్రీశైలం యాదవ్, ఎద్దు మల్లేశం, వెంకట్ రెడ్డి, రషీద్ తదితరులు ఉన్నారు.

సాగు పద్ధతిలో మెలకువలపై రైతులకు అవగాహన

మండల వ్యవసాయ అధికారిని స్రవంతి

నవతెలంగాణ-మనోహరాబాద్

రైతులు సాగు పద్ధతిలో తీసుకోవాల్సిన మెలకువల గురించి నర్సాపూర్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం ఉంటుందని మండలంలోని రైతులందరూ హాజరుకావాలని మనోహరాబాద్ మండలం వ్యవసాయ అధికారిని స్రవంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే అవగాహన కార్యక్రమంలో రైతులకు పంటల సాగులపై ఎలాంటి సందేహాలున్న నేరుగా శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవచ్చని ఆమె సూచించారు. నేడు నిర్వహించే అవగాహన కార్యక్రమానికి మనోహరాబాద్ మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వ్యవసాయ అధికారిని స్రవంతి సూచించారు.

శ్రీ రేణుక వైన్స్ తనికి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రెండు వైన్ దుకాణాలను మెదక్ ఎక్సైజ్ స్పెషల్ స్క్వాడ్ ఎస్సై బాలయ్య ఆధ్వర్యంలో సోమవారం తనిఖీ చేయడం జరిగింది. స్టాకు, సేల్స్ రికార్డులను పరిశీలించడం జరిగింది. వైన్ దుకాణాలలో పనిచేసే సిబ్బంది, నౌకర్నామాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా వైన్ దుకాణాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వైన్ దుకాణాలలో ఎలాంటి కల్తీ మద్యం అమ్మిన ఎడల, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే ఎక్సైజ్ ఆక్టివ్ ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, నవీన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ మండలం వ్యవసాయ అధికారిగా దీపిక



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారిగా దీపిక సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏవో అనిల్ ఏసీబీకి పట్టు పడిన విషయం తెలిసిందే అయితే ఇప్పటి వరకు ఇన్చార్జి ఏవోగా వెంకట రాజశేఖర్ కొనసాగారు. కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏవోగా పనిచేసిన దీపిక నర్సాపూర్ రెగ్యులర్ ఏవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు.

క్షేత్ర స్థాయిలో వరి రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని జాప్తి శివునూర్ గ్రామంలో రామాయంపేట వ్యవసాయ క్షేత్ర సహాయ సంచాల కురాలు వసంత సుగుణ వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సుగుణ వరి రైతులకు పలు సూచనలు చేసారు. వరి నాట్లు ఆలస్యంగా వేసే వారు నారు మడిలోనే నారు కొనలను త్రుంచి వేయాలని సూచించారు. కొనలను త్రుంచ కుండా నాట్లు వేస్తే తల్లి రెక్కల మొగి పురుగు నారు కొనలపై పెట్టిన గుడ్లు నారు వేసిన అనంతరం సూర్య రేష్మికి పొదగబడి ప్రధాన పొలంలో మోగి పురుగు ఆశిస్తుందని వివరించారు. మోగి పురుగు ఆశించకుండా ఉండేందుకు నారు పొలంలోనే ఒక ఎకరానికి సరిపడే నారు మడిలో 250 మిల్లి లీటర్ల క్లోరోపైరిఫాస్ మందును వేసి 24 ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా వసంత సుగుణతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, విజృంభణ, రైతు అజహర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

కుంటను తలపిస్తున్న నేషనల్ హైవే రోడ్డు

- దాదాపు 3 నెలల నుంచి రోడ్డు పనులు నిలిపివేత
- పట్టించుకోని కాంట్రాక్టర్లు
- పట్టించుకోవాలని ప్రజల వేడుకోలు





నవతెలంగాణ-నిజాంపేట

ప్రయాణాలతో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం నేషనల్ హైవే రోడ్లను విస్తరించాలని ప్రజల కోరిక మేరకు మెదక్ జిల్లా కేంద్రం నుంచి వరంగల్ జిల్లా హసన్పర్తి వరకు హైవే రోడ్డు పనులు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలను మంజూరు చేసింది. నిత్యం వందల సంఖ్యలో ఈ రోడ్డు వెంబడి వాహనాలు తిరుగుతుంటాయి. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్లను ఒకపక్క వేసి ఇంకొకపక్క రోడ్డు నిలిపివేయడం జరిగింది. రోడ్డు పనులు నిలిపివేసి దాదాపు 3 నెలలు అవుతున్నప్పటికీ రోడ్డు పనులు చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలోని రోడ్డుపై నీరు నిలిచి కుంటను తలపిస్తున్నది. ఈ రోడ్డుపై నిత్యము ఏదో రకంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వాహనాల యాక్సిడెంట్ల వలన ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్లకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. నేషనల్ రోడ్డు ఇంజనీర్లను వివరణ కోరగా మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం వల్లనే రోడ్డు పనులు నిలిపివేశామని తెలిపారు. ఏదిఏమైనాప్పటికీ నేషనల్ హైవే రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేషనల్ హైవే రోడ్డు పనులు పూర్తి చేయాలి



మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు పనులను ఆపేసి దాదాపు 3 నెలలు అవుతున్న కాంట్రాక్టర్లు రోడ్డు పనులు చేయడం లేదు. రోడ్డుపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగు తున్నాయి. అధికారులు స్పందించింది వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుచున్నాను.

దండు మల్లేశం, నిజాంపేట గ్రామవాసి

ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- ఒకే సమస్య పై పలుమార్లు
- కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు



చూపాలి అదనపు జిల్లా కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లులి

నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు? (ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి ఒకే సమస్య పై పలుమార్లు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం నవతెలంగాణ -మెదక్ టౌన్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

ఆసుపత్రిని తనిఖీ చేసిన జాతీయ వైద్య కమిషన్

- నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాలు



నవతెలంగాణ-మెదక్

స్థానిక మెదక్ పట్టణంలోని పిల్లకొట్యల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిని జాతీయ వైద్య కమిషన్ సభ్యులు పరిశీలించి, తనిఖీ చేశారు. కళాశాల, ఆసుపత్రి నిబంధనలు పాటించలని, బోధన, నియమాలను పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని కమిషన్ సభ్యులు సూచించారు. కమిషన్ వైద్య అర్హతల గుర్తింపును, వైద్య పాఠశాలలకు అక్రిడిటేషన్, వైద్య అభ్యాసకులకు రిజిస్ట్రేషన్ వైద్య అభ్యాసాన్ని పర్యవేక్షణ, వైద్య మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు. కమిషన్ సభ్యులు డా.దాస్, డా.కుష్నూర్ షేఖ్, డా.సుష్మా కుషాల్ కటారియా, కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రిన్సిపల్ డా.రవీందర్ కుమార్, కృష్టారెడ్డి , డా.చంద్ర శేఖర్, ఏ ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటలపై రైతులు దృష్టి సారించాలి

- వ్యవసాయ అధికారిని స్రవంతి



నవతెలంగాణ-మనోహరాబాద్

రైతులు రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు పండించడంపై దృష్టి సాధించాలని దాంతో అధిక దిగుబడులను పొందాలని వ్యవసాయ అధికారిని స్రవంతి సూచించారు. సోమవారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో రైతు అయ్యన్న నర్సింలు పొలంలో వేసిన జనుము విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిని స్రవంతి మాట్లాడుతూ రైతులు రసానిక ఎరువులను తగ్గించి సేంద్రియ పద్ధతులను పాటించాలన్నారు. జనుము విత్తనాలతో వచ్చిన పంటను దుక్కిలో దున్నేసి తొక్కించాలని సూచించారు. దాంతో భూసారం బాగా పెరిగి సేంద్రియ పద్ధతిలో పంటలు బాగా పండుతాయి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సచిన్, రైతు పాల్గొన్నారు.

రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండు హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

రైతు రుణమాఫీకి క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిందని, హరీష్ రావు తన రాజీనామాతో సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షపతి అన్నారు. సోమవారము పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగిందని, రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్ రావు స్పీకర్ ఫార్మేట్‌లో రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దు రాజు, బూరుగుపల్లి గ్రామ అధ్యక్షులు బాలయ్య, బందెల కనకయ్య, రాజిరెడ్డి, బూమయ్య, యాదగిరి, బాబు, అరవింద్, నర్సయ్య, యాదగిరి, ఎన్ఎస్‌యుఐ అర్బన్ మండల అధ్యక్షులు దుబ్బాక రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటలక్ష్మి భర్త దూప్తల శ్రీనివాస్ ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు, ఆయా పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, పీసీ ఎస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి ఆయా పార్టీల నాయకులు జక్కపల్లి గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరమర్శించారు.

ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణిలో 271లో దరఖాస్తులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు పాలన అధికారి గరిమ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జీదారులు ఎంతో ఆశతో కార్యానికి వస్తారని వారందరికీ న్యాయం చేయాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ సంబంధించిన, రెండు పడకల గదుల ఇల్లు, ఆసరా పింఛన్లు మరియు ఇతర మొత్తం కలిపి ప్రజావాణి 71 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డీఆర్‌డీఏపీడీ జయదేవ్ ఆర్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అవసరానికి నిమిత్తం కొరకు దుద్దెడ, రాంపల్లి గ్రామస్తులు వ్యవసాయ భూములను సర్వే నంబర్ 663,143 భూ నిర్వాసితులు వచ్చి మా భూములు కలెక్టరేట్ కార్యాలయానికి అవసరానికి అని చెప్పిన గత ప్రభుత్వము భూ నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇతర ఉద్యోగాలు, భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉపాధి, ఇల్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసింది. మా భూములు తీసుకొని ప్రవేటు వ్యక్తులకు గత ప్రభుత్వంలో పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు అప్ప చెప్పారని అన్నారు. మాకు ఉద్యోగాలు, ఉపాధి లేక మా కుటుంబాలు నష్టపోతున్నామని దుద్దెడ, రాంపల్లి గ్రామస్తులు మా భూములు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు పెట్టుకోవడం జరిగిందన్నారు అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు కొండపాక మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు మద్దతు తెలిపారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్‌డీఓ నాగరాజమ్మ, డీఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

విద్యాలయంలో అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అమ్మకాలు

- అనుమతి లేకుండా దీప్తి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అమ్మకాలు
- అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని దీప్తి విద్యాలయం ప్రైవేట్ పాఠశాలలో అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అమ్మకాలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేస్తూ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ డిమాండ్ చేశారు. దీప్తి విద్యాలయంలో సోమవారం అనుమతులు లేకుండా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అమ్ముతున్నారని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రారంభమై ఎనిమిది రోజులు అవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులపై భారం వేస్తూ ఫీజులు పెంపకాలు, పాఠ్య పుస్తకాలు అమ్మకాలు జరుగుతున్నప్పటికీ జిల్లాల్లో విద్యాధికారి గాని మండల అధికారి గాని పని చేస్తున్నప్పటికీ అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మకాలు జరుగుతున్నాయి. ఫీజులు పెంపకం జరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజుల నుంచి వేసవి సెలవులు వచ్చే సరికి మధ్యతరగతి కుటుంబాలను ఫీజుల బాధతో అప్పులు చేస్తూ అప్పులను కట్టలేక చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం కనిపిస్తున్నప్పటికీ ఫీజులో దోపిడీలపై రాష్ట్ర ప్రభుత్వం గానీ జిల్లా అధికారులు గాని ఎవ్వరు పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం ఇప్పటికైనా జిల్లాలో ఉన్న అధికారులు కలెక్టర్ కానీ జిల్లా విద్యాధికారి గాని మండల విద్యాధికారి గాని స్పందిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా అక్రమా అమ్మకాలను పాటుపడుతూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసిన ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మనోహరాబాద్

పేదరికంతో అల్లాడుతున్న ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు బియ్యంను అందజేసే ఆదుకొని తన ఉదాహరణ చాటుకున్నాడు. మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన ఉప్పరి తారమ్మ పేదరికంతో అల్లాడుతుంది. దాంతో గ్రామానికి చెందిన 12వ తాజా మాజీ వార్డు సభ్యులు, ఆర్ఎంపి వైద్యుడు, ఆర్.ఎం.పి వైద్య సంఘం మండల అధ్యక్షులు బండారు బాలేష్ పేదరికం చూసి చదివించిపోయి తారమ్మకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందజేసి తన ఉదాహరణ చాటుకున్నాడు. బండారు బాలేష్ నిరుపేదకు ఆర్థిక సహాయం చేయడంపై గ్రామస్తులు ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చెత్తాచెదారం తొలగింపు



నవతెలంగాణ-నర్సాపూర్: నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పడకేసిన పారిశుద్ధ్యం ఇబ్బందులు పడుతున్న రోగులు అనే శీర్షిక సోమవారం నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే అయితే ఇందుకు స్పందించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బంది చేత తొలగించారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం తొలగించేందుకు కృషి చేసిన నవతెలంగాణ దినపత్రికకు రోగులు ప్రత్యేక కృతజ్ఞతలం తెలియజేశారు.

స్పందన

బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-బెజ్జంకి

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాధికారంలో ఉన్నత పదవులు అనుభవించి మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన బాన్సువాడ,జగిత్యాల నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి,సంజయ్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ అధ్వర్యంలో అందోళన వ్యక్తం చేశారు.సోమవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్ అధ్వర్యంలోఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి,సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు.నాయకులు దీటి బాలనర్సు,కోర్వి తిరుపతి,బిగుల్ల సుదర్శన్, మామిండ్ల తిరుపతి,కనగండ్ల శ్రీను,లింగాల మధు,మంకాళి బాబు,బాబు మియా,ఉతకం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవ తెలంగాణ -గజ్వేల్

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడానికి 31 వేల కోట్లు అవసరం అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 28 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసిన పూర్తిస్థాయిలో రుణమాఫీ పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.క్యాబినెట్లో రైతు రుణమాఫీకి ఆమోదం తెలపడం వలన సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థిని ఐశ్వర్య చదువుల పూర్తి బాధ్యత మాదే

మంద స్నేహ,భాస్కర్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థిని ఐశ్వర్య చదువులు పూర్తి అయ్యేవరకు బాధ్యత తమదేనని హైదరాబాద్‌కు చెందిన మంద స్నేహ,భాస్కర్ రెడ్డి దంపతులు తెలిపారు.మండల కేంద్రానికి చెందిన సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నిరుపేద కుటుంబం స్వామి,లక్ష్మీల కుమార్తె ఐశ్వర్య జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుకుంటుంది.ఐశ్వర్య తండ్రి రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు.తల్లి ఆర్థిక ఇబ్బందుల్లో ఉందనే విషయాన్ని పోతిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రచ్చ కిష్టయ్య గమనించి తమకు సోమవారం తెలపడంతో ఈ విషయాన్ని హైదరాబాద్‌కు చెందిన మంద స్నేహ,భాస్కర్‌రెడ్డి దంపతులకు చేరవేయగా అమ్మాయి చదువు పూర్తి అయ్యేవరకు చదివిస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొదటి విడత ఫీజు రూ.35 వేలను చెల్లించేందుకు తమకు అందజేయగా ఆ డబ్బులను విద్యార్థినికి అప్పగించి కళాశాలకు పంపించి నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో తమతో కలిసి పనిచేయడానికి ముందుకు వచ్చిన స్నేహ,భాస్కర్‌రెడ్డి దంపతులను విజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు.

విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి



నవతెలంగాణ-మద్దూరు

విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని లద్నూర్ గ్రామంలో సోమవారం చోటు చేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరా ల ప్రకారం గ్రామానికి చెందిన బెజాడి బాలమల్లు,అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద కాడెడ్లను మేత కోసం కట్టేసి ఇంటికి వెళ్ళాడు. తిరిగి వచ్చి చూసేసరికి ట్రాన్స్ఫార్మర్ పక్కన ఒక 80 వేల విలువచేసే కాడెద్దు విద్యుత్ ఘాతంతో ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు రైతు గుర్తించినట్లు గ్రామస్తులు తెలిపారు. కాడెద్దును కోల్పోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య కోరారు.

స్నేహితుడి కుటుంబానికి ఆసరా



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని యూసఫ్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన నవీన్(30) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న 2007 -08 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.35వేలు ఆర్థిక సహాయం అందజేసి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్,శ్రీరామ్‌వెంకటేశ్,దశరథ,నాగరాజు యువకులు తదితరులున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లిలో కిచ్చుగారి రమేష్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేత చిన్న.రాజమౌళి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, స్థానిక కౌన్సిలర్స్ బబ్బూరి రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్,నాయకులు బీరయ్య,మల్లేశం, పోచయ్య, నర్సింలు వార్డ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

హరీశ్ రావు రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుప్పతి బిక్షపతి



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పై క్యాబినెట్ తీర్మానం చేయడం హర్షనీయమని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుప్పతి బిక్షపతి అన్నారు. మంగళవారం మర్కుక్‌లో విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ పై కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. హరీశ్ రావు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగ సత్యనారాయణ ముదిరాజ్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుట్ట రవి , ఉన్నారు.

వారణాసి, కాశీలోని తెలుగు అవధానంలో పాల్గొన్న అంజయ్య గౌడ్



నవతెలంగాణ-తొగుట

వారణాసి, కాశీలోని తెలుగు అవధానంలో పాల్గొన్నామని సహజ కవి బండ కాడి అంజయ్య గౌడ్ తెలిపారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బండ కాడి బాగమ్మ,నర్సా గౌడ్ ప్రథమ సంతానం అంజయ్య గౌడ్. 22వ తేదీ శుక్రవారం రోజున అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం వారణాసి (కాశీ)లో భక్తిసాధనం ఆధ్వర్యంలో యుగళాష్ట వధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవధానంలో శ్రీ సంగనభట్ల నర్సయ్య అధ్యక్షత అవధానం ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్య క్రమంలో శతావధాన మరాళ ఆముదాల మురళి తో కలిసి అవధానం కార్యక్రమంలో పాల్గొన్నామని అన్నారు. పృచ్ఛకవర్యులు శాస్త్రుల రఘుపతిశర్మ, కంది శంకరయ్య, మరుమాముల దత్తాత్రేయ శర్మ, చిగురాల పద్మ, శిఖాగణేశు, మల్లంపల్లి శిరిష తదితరులు పాల్గొన్నారు. అవధానం నిర్వహించిన పండరి వారు మాట్లాడుతూ ఇంతవరకు కాశీలో తెలుగు అవధానం జరుగలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొగుట

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సహాయం అందించామని మిత్రులు తెలిపారు. సోమవారం ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న మిత్రున్ని పరామర్శించి, రూ. 22 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2009-10 వ సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగుటలో విద్యను అభ్యసించామని అన్నారు. రాంపూర్ గ్రామానికి చెందిన శేరిపల్లి రాజు తొగుట గ్రామం నుండి రాంపూర్ గ్రామనికి బైక్ పై వెళ్తుండగా ప్రమాదానికి గురై గాయాల పాలయ్యాడు. ప్రమాదవశాత్తు కాలు విరిగి, తలకు బలమైన గాయాలపాలై సిద్ధిపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి మిత్రులు కలిసి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. మిత్రున్ని అన్ని విధలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

తమ న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం పట్టణంలోని వైద్య కళాశాల ముందు జూనియర్ డాక్టర్లు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వచ్చే స్టైఫండ్ ప్రతినెల ఇవ్వాలని, ఉస్మానియా ఆస్పత్రిని ఆధునికరించాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని, సౌకర్యాలు లేక, మందులు లేక జూనియర్ డాక్టర్లపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, చదువుకుంటున్న వైద్య విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, లైబ్రరీ సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు అందించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అత్యవసర విధులలో మాత్రమే పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ చారిత్రక నిర్ణయము



నవతెలంగాణ -నంగునూరు

రైతు రుణమాఫీ చారిత్రక నిర్ణయమని యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవులపల్లి రాజు అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలో వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు.వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో 2018 డిసెంబర్12 నుండి 2023 డిసెంబర్ 09 మధ్య 5 యేండ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియజేశారు.దాదాపు రైతు రుణమాఫీ కోసం 31 వేల కోట్లు తెలంగాణ రైతాంగానికి చేస్తున్నట్లు ఈ హామీని ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో తెలిపారన్నారు.కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అని ఎంత కష్టమైన రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

పదోన్నతుల మిగులు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రవ్యాప్తంగా చాలా రోజుల తర్వాత విద్యాశాఖలో జరుగుతున్న బది లీలు, పదోన్నతులలో ఉపాధ్యా యులు జాయిన్ కాకుండా మిగిలిన పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.చేర్యాల మండల కేంద్రంలో సోమవారం ప్రశాంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది ఉపాధ్యాయులు రెండు మూడు సబ్జెక్టులలో పదోన్నతులకు ఎంపిక అయ్యారని వారు కోరుకున్న సబ్జెక్టును మినహాయించి, ఎంపిక చేసుకోని మిగతా సబ్జెక్టులల్లో వారి పేర్లను తొలగించి తర్వాత ఉన్న ఉపాధ్యాయులతో ఈ షెడ్యూల్ లోనే పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు.అలా కాకుండా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు ఒక సబ్జెక్టులో జాయిన్ అయి మిగతా సబ్జెక్టుల్లో జాయిన్ కాకుండా ఉండడం వల్ల ఆయా పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దాదాపు పది సంవత్సరాల తర్వాత చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలో ప్రమోషన్ వస్తుందన్న ఆశతో ఉన్న ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, తక్షణమే ఈ షెడ్యూల్లోనే భర్తీ కానీ పోస్టుల వివరాలు సేకరించి అందరి కీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సిసలైన ప్రజా నాయకుడు తాటిపల్లి జీవన్ రెడ్డి

- ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్సు
- అధికారంలో లేకున్నా కాంగ్రెస్ లోనే కొనసాగడంటూ హర్షం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

అధికారంలో ఉన్నా అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీని వీడకుండా ప్రజలే ప్రభుత్వంగా భావించి కొనసాగుతున్న సిసలైన ప్రజా నాయకుడు ఎమ్మెల్సీ తాటిపల్లి జీవన్ రెడ్డియేనని ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్సు సోమవారం హర్షం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాడని.అయనను ఆదర్శంగా తీసుకుని ప్రజలిచ్చిన అవకాశాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు దీటీ బాలనర్సు సూచించా రు.ఎమ్మెల్సీ తాటిపల్లి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దొరికిన అణిముత్యమని దీటీ బాలనర్సు ఆనందం వ్యక్తం చేశారు.

రైతులు వరి నారుమళ్ళను సకాలంలో పోసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

వరి సాగు చేసే రైతులు వరి నార్లను జూలై చివరి వరకు పోసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్‌రెడ్డి సూచించారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో నారుమళ్లను పరిశీలించారు.మర్కుక్ మండలలో రైతులు వానాకాలంలో నార్లు ఆలస్యంగా పోసుకుంటున్నారని దీని వల్ల పంట దిగుబడి తగ్గుతున్నాయని, యాసంగిలో కోసే సమయంలో వడగండ్ల వర్షాలు కురిసి రైతుల నష్టపోతున్నారని సూచించారు. రైతులు దీర్ఘకాలిక రకాలను (150 రోజుల) జూన్ చివరి వరకు మధ్య కాలిక రకాలను (135 రోజులు) జూలై 15 లోపు స్వల్పకాలిక రకాలను(120రోజులు) జూలై చివరి వరకు నార్లు పోసుకోవాలన్నారు. నారుమడి పెంపకం నారుమడిని బాగా దున్నిన తర్వాత రెండు లేదా మూడు సార్లు దమ్ముచేసి చదును చేసుకోవాలన్నారు. కొంచెం ఎత్తులో నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఎకరానికి సరిపడే నారుమడికి 2 కిలోల నత్రజని (విత్తనం చల్లెముందు కిలో, 12-14 రోజులకు మరో కిలో), కిలో భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలన్నారు. జింకు లోప సవరణకు లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని,మెట్ట నారుమడిలో ఇనుప ధాతులోపాన్ని గమనిస్తే సరిచేసుకోవాలన్నారు.నారుపీకే ఏడు రోజుల ముందు ఒక్కో గుంట మడికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకలో కలిపి చల్లి పలుచగా నీరు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్,రైతులు ,తదితరులున్నారు.

రాజీనామాలు మాకు కొత్తకాదు



నవ తెలంగాణ - సిద్దిపేట

పదవులను పట్టుకొని ఊగులడడం, వాటి కోసం నానా తంటాలు పడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు కానీ, తెలంగాణ ఉద్యమకారులకు పదవులు కొత్తకాదని, హరిశ్ రావు ఎన్నో సార్లు ఉద్యమం కోసం ఎమ్మెల్యే, మంత్రి పదవిని గడ్డి పోసలేక్క తీసిపారేసి పోరాటం చేసిన ఘనత ఉందని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ మంత్రి వర్గ నిర్ణయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు పడే వరకు కాంగ్రెస్ మాట మీద ప్రజల్లో నమ్మకం లేదని విమర్శించారు. రుణమాఫీ ప్రకటన మీద కాంగ్రెస్ నాయకులు ఇప్పుడే రైతులకు డబ్బులు ఇచ్చినట్టు హంగామా చేస్తూ.. ఎగిసి పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,13 హామీలను అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా అని స్పష్టంగా చేపడం జరిగిందని పేర్కొన్నారు. రుణమాఫీకి ఎలాంటి షరతులు పెట్టొద్దని, రుణమాఫీ మీద వెంటనే విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ బొమ్మ ఉందని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఆపిన ఘనత మీకే దక్కిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మేనేజ్మెంట్ కోటాలో పీసీసీ, సీఎం అయ్యారని విమర్శించారు. కమిటీల పేరిట కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, అది వారి డీఎన్ఏ లాంటిదని అన్నారు. రాజీనామా గూర్చి మాట్లాడే ముందు నాయకులు సవాల్‌లోని హామీలు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుందర్, వడ్ల కొండా సాయి, సద్ది నాగరాజు, ఎల్లం, నాయకులు రాయుడు, దరిపల్లి శ్రీనివాస్, రజనీకాంత్, బెల్లంకొండ వెంకట్ సాయి ప్రేమ్, శ్యాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయండి

- రుణమాఫీ ఒకేసారి చేయాలి
- ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలతోపాటు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన 6 గ్యారంటీలో ఉన్న 13 హామీలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పై నిందలు మోపడం తప్ప రేవంత్ రెడ్డి చేసేది ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి పూటకో మాట మాట్లాడే అలవాటు అయినట్లు ఆయన విమర్శించారు. మాటలతో పబ్బం గడుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా, నూతన ఫించన్ పెంచడం ఇంతవరకు చేయలేదన్నారు. వ్యవసాయ కూలీలకు రూ. 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఇప్పటివరకు ఖాతాలో డబ్బులు పడలేదని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీలు మల్లేశం, బాలమల్లు, బెండ మధు, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

హామీలు అమలుచేసి హరీష్ రావు మీద మాట్లాడండి

- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.



నవతెలంగాణ- గజ్వేల్

ఆగస్టు 15తేదీలోగా రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలలోని 13 హామీలను ఆమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన సవాలుకు హరీష్ రావు గారు సిద్ధంగా ఉన్నారని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హరీష్ రావు సవాలును స్వీకరిస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. అడ్డగోలు హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఇచ్చిన బాధ్యతగా ప్రతిపక్ష పార్టీగా ప్రజలకిచ్చిన హామీలను గుర్తుచేస్తే అధికార పక్షం భరించలేకపోతుందని అన్నారు. అధికారంలోకి రావడానికి పలు డిక్లరేషన్లు, గ్యారెంటీలు, బాండ్ పేపర్లు రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు కొత్తవి ఇవ్వడం మర్చిపోయి పాత పథకాలని కూడా కొనసాగించడంలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఫించన్, రైతులకు ఇచ్చే రైతుబంధు, అనేక పథకాలకు కారణల పేరుతో కాలయాపన చేస్తూందని లబ్దిదారులేమో గ్రామాల్లో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. అనేక పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఈ రాష్ట్రాన్ని కెసిఆర్ అకుంఠిత దీక్షతో అన్ని రంగాల్లో ముందుంచి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేసారని దేశంలో ఏ రాష్ట్రం ఆమలు, ఆలోచన చేయని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆమలు చేసి రాష్ట్రానికి బలమైన పునాదులు వేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో అనేక రంగాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి 5 స్థానాలకు పోటీ పడితే ఇప్పుడు మన ప్రక్క రాష్ట్రంతో పోటీ పడి పనిచేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేయడం తిరోగమనానికి సంకేతమే అన్నారు.హరీష్ రావు ఉద్యమంలో పుట్టిన నాయకుడని ప్రజలకు దగ్గరగా ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అటు ఉద్యమంలో ఇటు మంత్రిగా ప్రజా నాయకునిగా ఎదిగిన నేత అన్నారు. హరీష్‌రావు గారికి పదవులు కొత్త కాదని కేసీఆర్ ఆదేశించి తెలంగాణ సమాజం పిలుపునిస్తే ఎన్నో సందర్భాల్లో మంత్రి పదవికి, పదవులకు రాజీనామా చేసి ప్రజలతో కలిసి అప్పటి ప్రభుత్వాలతో కొట్లాడిన చరిత్ర హరీష్ రావుది అన్నారు. ఇప్పుడు కూడా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి హరీష్ రావు సిద్ధంగా ఉన్నారని దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావు చేసిన సవాలును స్వీకరించి రుణ మాఫీ, ఆరు గ్యారంటీలను ఆగస్టు 15లోగా ఆమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతిపక్ష పార్టీగా ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేదాక ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని రాబోయే రోజుల్లో ప్రజలందరినీ ఏకం చేసి పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం మెడలు వంచి హామీలను నెరవేర్చే దాక కొట్లాడతాం అన్నారు.

నామినేటెడ్ పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని 4 మార్కెట్ కమిటీలకు సంబంధించిన పదవులు ఇంకా ఎవరికి ఇవ్వలేదని , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరిని సంప్రదించిన తర్వాతనే మార్కెట్ కమిటీ చైర్మన్‌లను, వైస్ చైర్మన్ లను, డైరెక్టర్లను, అధికారికంగా ప్రకటిస్తామని మంత్రి నాగేశ్వరరావు అన్నట్లు గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ పత్రికలలో వస్తున్న పుకారులను నమ్మవద్దని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోమని అన్నారు . ఈ మేరకు అందరికీ న్యాయం చేయాలని గజ్వేల్ నియోజక వర్గంలోనీ అన్ని మండలాల నుంచి తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ఉమ్మడి జిల్లా మంత్రి దామోదర రాజనరసింహాకి వినతి పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు.. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు,కప్పర భాను ప్రకాష్,బయ్యారం మల్లా రెడ్డి, సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్టెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి,నాయిని యాదగిరి,రాచకొండ ప్రశాంత్ శ్రీనివాస్ గుప్త,వడ్ల కొండ రవీందర్ గౌడ్, అనిల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - కొండపాక

మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కొండపాక మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిశారు. మార్కెట్ కమిటీ కార్యవర్గాల విషయంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. సీనియర్ నాయకులను సంప్రదించిన తర్వాతనే కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు పడ్లకొండ రవీందర్ ఉన్నారు.

పదవి విరమణ పొందిన మీర్జా నజీరుల్ల బేగ్



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం సమీపంలో ఏర్పాటు చేసిన ఇరిగేషన్ శాఖలో పని చేస్తున్న మీర్జా నజీర్ ఉల్లాబేగ్ పదవి విరమణ ప్రత్యేక సమావేశంను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గత 36 సంవ త్సరాలు ఇరిగేషన్ శాఖలో పనిచేసి ఎలాంటి చిన్న రిమార్క్ లేకుండా సర్వీస్‌ను కొనసాగించి డిపార్ట్మెంట్‌లో అందరి మన్నలను పొందినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.పదవి విరమణ చేయడం చాలా సంతోషం అని తెలియజేస్తూ శేష జీవితం మంచిగా జరగాలని ప్రజాసేవలో ఉండి సేవచేస్తూ తోటి ఉద్యోగులకు తనవంతు సేవనులను అందించాలని కోరుతూ మరొకసారి వారికి కుదుము సభ్యులకు శుభాభివందనం తెలిపారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, వారి సోదరులు, ఇరిగేషన్ శాఖలో వారితో పని చేసిన అధికారులైన ఎస్సీ రిటైర్డ్ శ్రీ కేఎన్.ఆనంద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రావుఫ్, నూరుద్దీన్, వారి స్నేహితులు, బంధుమిత్రుడు, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధిని తరిమికొట్టడానికి కృషి చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

సికిల్ సెల్ వ్యాధిని తరిమికొట్టేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. స్థానిక గిరిజన హాస్టల్‌లో సోమవారం నిర్వహించిన 'సికిల్ సెల్ వ్యాధి దినోత్సవ' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సికిల్ సెల్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్తమార్పిడి లాంటివి చాలా కష్టంగా ఉంటాయన్నారు. ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకుండా వ్యాధి వచ్చిన వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీడీవో డాక్టర్ సోహైల్, జహీరాబాద్ ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లను సరి చేసిన అధికారులు



నవ తెలంగాణ- రాయపోల్ : కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదానికి పొంచి ఉన్నాయని వాటిని సరిచేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా ఉన్న ఎల్‌టీ లైన్ కిందికి ఉండగా దాని సరిచేయాలని అటు ప్రజాప్రతినిధులకు ఇటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఈ సమస్య నవతెలంగాణ దృష్టికి రాగా "విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం"అనే కథనంతో వార్తా ప్రచురితం చేయగా వెంటనే స్పందించిన అధికారులు వీరారెడ్డి పల్లి గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. దీనితో వీరారెడ్డిపల్లి గ్రామ రైతులు నవ తెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడూ నవతెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో ప్రజల పక్షాన ఇలాగే నిలబడాలని కోరుకున్నారు.



మాజీ ఎంపీ విజయశాంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

మెదక్ మాజీ ఎంపీ విజయశాంతి పుట్టినరోజు సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ గని, షేక్ అబ్దుల్ ఖయ్యూం లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువ, బొకేతో విజయశాంతిని సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

రైతు రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-జోగిపేట

ఏకకాలంలో రైతు రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైరెన్ ఎం.పద్మనాభ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలుకు కార్యచరణ రూపొందించడం జరిగిం దన్నారు. ఇటీవల క్యాబినెట్ సబ్ కమిటీ కూడా ఆమోదం తెలిపిందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఉచిత విద్యుత్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ జరగబోతుందని, రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.



నిషేధిత పదార్థాలు అమ్మితే కేసులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

పొగాకు లాంటి నిషేధిత పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు.. కేసులు నమోదు చేస్తామని హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు హెచ్చరించారు. మండల కేంద్రంలోని కిరాణా దుకాణాల్లో సోమవారం సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిషేధిత పదార్థాలు విక్రయించొద్దని దుకాణ యజమానులను హెచ్చరించారు.



ముమ్మరంగా ఇంటింటా నీటి సరఫరాపై సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి నల్లా కనెక్షన్లపై ముమ్మరంగా సర్వే జరుగుతున్నది. పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి.. నీరు వస్తుందా లేదా అని వివరాలు సేకరిస్తున్నారు. కుటుంబ యజమాని ఆధార్, మొబైల్ నెంబర్ జతచేస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అయితే అక్కడక్కడా.. ఒకరి ఇంటిపై మూడు కనెక్షన్లు రావడంతో సర్వేలో ఇబ్బందులు తలెత్తుతున్నట్టు వారు చెబుతున్నారు. సోమవారం చేపట్టిన సర్వేలో పంచాయతీ కార్యదర్శులు రాంప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాల్లో ఎస్‌వి కాలేజ్ విజయ ఢంకా





నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో ఎస్వీ కాలేజ్ విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీసీ విభాగంలో సిహెచ్. శ్రావ్య 470కి 466 మార్కులు, పి. భార్గవి 470 కి 466 మార్కులు సాధించినారన్నారు. బైపీసీ విభాగంలో వి. శైలజ 440కి 437, మణి కీర్తి 440 మార్కులకు 437 మార్కులు సాధించారన్నారు. సీఈసీ విభాగంలో జి.సంగీత 500 మార్కులకు 475 సిహెచ్.రుక్మిణి 500కు 454 మార్కులు సాధించారన్నారు. ఎంఈసీ విభాగంలో స్నేహ కుమారి 500కు 449 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. ఉత్తమ విజయాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యక్ష బృందం, కాలేజీ యాజమాన్యం అభినందించారు.

అడ్వాన్స్ ఇంటర్ ఫలితాలలో ప్రతిమ ఒకేషనల్ విద్యార్థుల ప్రభంజనం



నవ తెలంగాణ - సిద్దిపేట

నేడు వెలువడిన ఇంటర్ ఫలితాలలో స్థానిక సిద్దిపేటలోని ప్రతిమ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీహెచ్‌డబ్ల్యు (ఎఫ్) విభాగంలో డి. శ్రావణి 486/500 మార్కులు సాధించి సిద్దిపేట జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ కోటగిరి ప్రభాకర్ తెలిపారు. అధిక మార్కులు వచ్చిన విద్యార్థులను అభినందించి, ఒకేషనల్ విద్య ద్వారా భవిష్యత్తులో త్వరగా స్థిరపడవచ్చున్నారు.

అడ్వాన్స్ ఇంటర్ ఫలితాలలో న్యూ జనరేషన్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - సిద్దిపేట

అడ్వాన్సుడ్ ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని న్యూ జనరేషన్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మురళి మాట్లాడుతూ ఎంఎల్‌టీలో దీపిక 486/500, ఎంపీహెచ్‌డబ్ల్యు (ఎఫ్)లో ప్రణయ 482/500, శివాని 479/500, అక్షయ 470/500, సిఎస్ లో గాయత్రి 469/500 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నిరుద్యోగులకు అండగా ఉంటాం...!

- 60కి పైగా కంపెనీలు, 5225 మంది ఉద్యోగాలు
- యువతకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి అండగా ఉంటామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో యువజన సర్వీసుల శాఖ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాబ్ మేళాకోసం 8795 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దాదాపు 60కి పైగా జాతీయ , అంతర్జాతీయ కంపెనీలు సైతం మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయన్నారు. విద్యార్హతలు, నైపుణ్యాలు కలిగిన 1,310 మంది నిరుద్యోగులకు తక్షణమే ఆర్డర్ కాపీలు అందించామన్నారు. మరో 3,887 మందిని షార్ట్ లిస్ట్ తయారు చేశామని, కార్యాలయాలకు పిలిచి స్కిల్స్ నేర్పించిన తరువాత వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్షంగా 5,225 మంది నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పొందేలా చేపలు ,పాల ఉత్పత్తి, ఎనిమల్ హస్బండరి అభివృద్ధి చేసి మరింత ఉపాధి పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో విద్యను ప్రోత్సహించాలని, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని ప్రాధాన్యత గా భావిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలు కూడా మరింత తోడ్పాటును అందించాలని కోరారు. ఉద్యోగాల కోసం డిమాండ్ ఎక్కువగా వచ్చిన కంపెనీలు నియోజకవర్గంలోని మండలాల వారీగా జాబ్ మేళాను నిర్వహించేలా విజ్ఞప్తి చేశారు. నర్సింగ్, ఫార్మసీ చదివిన వారికి అపోలో, యశోద, కామినేని హాస్పిటల్‌లతో పాటు ఇతర హాస్పిటల్‌లు , ఫార్మా కంపెనీలు కూడా ఇక్కడ జాబ్ మేళ నిర్వహించేలా కోరుతానని తెలిపారు. జాబ్ మేళా కోసం హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కంపెనీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతం నుంచి ఎవరు ఉద్యోగాలు కావాలని వచ్చినా వారి పట్ల సానుకూలంగా స్పందించాలని పలు కంపెనీలకు విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్‌లో సెట్విన్‌లో ట్రైనింగ్ ఇచ్చి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత శిక్షణ తీసుకొని విదేశాల్లో కూడా ఉద్యోగాలు పొందవచ్చున్నారు. ఈ ఉచిత శిక్షణ ఉపయోగించుకొని ఉద్యోగాలు పొందాలని నియోజకవర్గ యువతకు సూచనలు చేశారు. మాణిక్యపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థుల ఫీజును తానే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అయిలేని అనిత, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఆర్డీవో శ్రీరామ మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తొలకరి చినుకు.. ఆరుద్ర మెరుపు

- నేటి నుంచి ఆరుద్ర కార్తె ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్టుగా మెరుస్తూ కనిపిస్తాయి. ఈ నెల 22న రాత్రి సిద్దిపేట జిల్లాలో మోస్తరు వర్షం కురిసింది. ఖరీఫ్ సీజన్లో అతి ఎక్కువగా కురిసిన వర్షపాతంగా నమోదైంది. వర్షాలు కురుస్తుండటంతో ఈ మృగశిర కార్తెలోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి. రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే ఈ పర్యావరణ నేస్తాలు.ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లలో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్ల పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఏంటో స్పష్టంగా తెలుసు. ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు. ఎవ్వరినీ చంపనీయడు దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావిస్తారు.. కొలుస్తారు. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగాపడే కాలమవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఈ ఆరుద్ర పురుగులు మనకు కనిపిస్తున్నాయంటే ఈ సారి కాలమైనట్టే లెక్క. 'అరుద్ర'తో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేలలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలామంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. అలా ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయని.. రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. అలా ఆరుద్ర పురుగులకు, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. ఎర్రగా, బొద్దుగా చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శుభసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదలు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. ఎర్రగా.. బొద్దుగా.. చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. మనిషి స్వప్రయోజనాల కోసం విచ్చలవిలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఈ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల.. పట్టు పురుగు అనీ, చందమామ పురుగు అనీ, లేడీ బర్డ్ అనీ, ఇంద్రగోప పురుగు అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిలబిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేయాలి

- జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలో ఉన్న మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ సూచించారు. సోమవారం జడ్పీ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ,శిశు సంక్షేమ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,మహిళా భవనానికి ఫర్నిచర్‌ను కొనుగోలు చేయాలని, పూర్తిస్థాయిలో ఉద్యోగుల నియమించాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని సోషల్ వెల్ఫేర్ స్కూల్లల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్స్ అందించడం పట్ల అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. 10జీపీఏ పాయింట్లు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. రోడ్ల నిర్మాణంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలందరికీ రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలని, ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో నిర్మించిన రిజర్వాయర్ల ద్వారా సాగు కు నీటిని అందించాలని, డ్యాముల్లో ఎప్పుడూ నీరు నిల్వ ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న పనులు వేగవంతం చేసి, ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా జిల్లా పరిషత్తు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించడం జరిగిందని, రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుపుకోవడం జరిగిందని అన్నారు. ఇందుకోసం కృషి చేసిన ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా జడ్పీటీసీ సభ్యులు, అధికారులు, పాత్రికేయులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు రణం జ్యోతి శ్రీనివాస్, కనగండ్ల కవిత తిరుపతి, కడతల రవీందర్ రెడ్డి, భూక్య మంగ, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ రహీముద్దీన్, జెడ్పీ సీఈఓ రమేష్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా చరిత్రపుటల్లో చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు విడుతల వారీగా రూ.31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తామని చెప్పడం అత్యంత సంతోషకరమన్నారు. బీఆంఎస్ 9 ఏండ్లల్లో కేవలం రూ.28 వేల కోట్ల రుణమాఫీ చేసి అన్నదాతల పొట్ట కొట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన రుణమాఫీ లక్ష రూపాయలు బ్యాంకు వడ్డీలకే సరిపోయిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకముందే ఇప్పటికే నాలుగు సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని.. ఇప్పుడు 2 లక్షల రైతు రుణమాఫీ చేయడం అత్యంత సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, ఎట్టయ్య, రవి ముదిరాజ్, సాయిలు, కుంచాల కిషన్, శ్రీనివాస్ ముదిరాజ్, వడ్డే గోపాల్, సంతోష్, కార్మిక నాయకులు రతన్ సింగ్, మల్లేష్, అంజయ్య మహిళా నాయకురాలు సునంద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాగా చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విద్యార్థి దశ నుంచే బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సూచించారు. మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తీలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వాగ్దేవి హైస్కూల్‌ను కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశనుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు పాఠశాల యజమాన్యం తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యా సంస్థను ఏర్పాటు చేసిన చైర్మెన్ ఉదయభాస్కర్ రెడ్డిని చంద్రారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు హరికృష్ణారెడ్డి, వెంకట్‌రావు, ప్రభుకుమార్, శ్రీనివాస్‌రావు, జావీద్, నాగబాబు, ఉమామహేశ్వర్, సింహాచలం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో శ్రీ అక్షయ ప్రభంజనం





నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో సంగారెడ్డి లోని శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు అపర్ణ, పి.శివకుమార్ సాధించి రాష్ట్రస్థాయి రెండో స్థానంలో నిలిచారన్నారు. బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 437 సుప్రియ గురాంగ్, రాష్ట్రస్థాయి రెండో స్థానం సాధించారన్నారు. ఎంఈసీ మొదటి సంవత్స రంలో లక్ష్మీ శ్రావ్య 500 మార్కులకు గాను 495 మార్కులను సాధించి రాష్ట్రస్థాయి రెండో స్థానంలో నిలిచారన్నారు. మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించిన ప్రణీవ్ రాష్ట్రస్థాయి రెండో స్థానంలో నిలిచినారు. వీరితో పాటుగా అత్యుత్తమ మార్కు లు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపల్ శ్రీశైలం డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి, రాజు గౌడ్, సుధాకర్ జోషి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిబంధనలు పాటించని కృష్ణవేణి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.పటేల్ గూడాలోని కృష్ణవేణి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. అనం తరం మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో మండల విద్యాశాఖ సిఆర్పి సంతోషి పాఠశాలకు వచ్చి తనిఖీ చేశారు. పాఠశా లలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని గుర్తించారు. మండల విద్యాధికారికి తెలియజేయడంతో మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారికి పంపిస్తామని తెలియ జేశారు. అనంతరం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో స్టేషనరీ, సాక్షులు, పుస్తకాలు, టై, బెల్టులు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని నిబం ధనలు పాటించని పాఠ శాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం తమకు మా అసోసియేషన్ నుండి పిలుపు ఉంది మా ఇష్టానుసారంగా అమ్ముతామని ఏం చేసుకుం టారో చేసు కోండని దురుసుగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్, ఇసాక్, ప్రవీణ్, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీపై హర్షం



నవతెలంగాణ-జోగిపేట

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత ్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు రైతులకు లేనిపోని అవాస్తవ మాటలు చెప్పి ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేశారన్నారు. ఎంతమంది ఎన్ని మాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెట్టుకుంటుం దన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజలు విశ్వాసంగా ఉన్నారని, దీనికి నిదర్శనం మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీని ఏమి చేయలేరన్నారు.

ఎంపీపీ మోసం చేయడం సరికాదని ఎంపీటీసీల ఆందోళన



నవ తెలంగాణ - మిరుదొడ్డి

గ్రామాల అభివృద్ధి కోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఇస్తానని ఎంపీపీ మోసం చేయడంతో ఎంపీటీసీ సభ్యులు ఆందోళనకు దిగారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జల సాయిలు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ లో రూ.17 లక్షల 89 వేల ఉండడంతో ఎంపీటీసీ సభ్యుల సమస్యలు విని ఒక్కో గ్రామానికి నిధులను కేటాయించగంగా ప్రణాళిక సిద్ధం ఎంపీటీసీ సభ్యులు మినిట్స్ లో తీర్మానం ప్రవేశపెట్టారు. లంచ్ తర్వాత ప్రొసిడింగ్ ఇస్తానని చెప్పి వెళ్లిన ఎంపీపీ గజ్జల సాయిలు సాయంత్రం అయినప్పటికీ కార్యాలయానికి రాకపోవడంతో ఎంపిటిసి సభ్యులు ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఎంపీడీవో గణేష్ రెడ్డితో వాగ్వాదానికి దిగారు. జోక్యం చేసుకున్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్ ఎంపీపీ సాయిలుతో ఫోన్ లో మాట్లాడి ప్రతి గ్రామానికి నిధులు వచ్చే విధంగా చూస్తానని తెలపడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పోలీస్ రాజులు ,ఎంపీటీసీలు శ్రీనివాస్,నరసింహులు పలువురున్నారు

మత్తు పధార్థాల నిల్వలపై డాగ్ స్క్వాడ్ తనిఖీలు



నవతెలంగాణ-బెజ్జంకి

నిషేధిత పోగాకు ఉత్పత్తులు,మత్తు పధార్థాల నిల్వలపై డాగ్స్ స్క్వాడ్ బృందంతో సోమవారం మండల కేంద్రంలోని వివిధ కిరణా,పాన్ దుకాణాలు,వాహనాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.సీపీ అనురాధ అదేశానుసారం మత్తు పధార్థాల నివారణకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్స్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపడుతోందని ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

ధరణి సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ మంజీర రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్



నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మాంజీర రైతు సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య ఆధ్వర్యంలో ధరణినిలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను / సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యల వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.క గొత్త ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి ఎన్ని సార్లు సమీక్షలు నిర్వహించిన క్రింది స్థాయి అధికారులు ముఖ్యంగా తహసీల్దార్ లు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చోరువ తీసుకొని త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాడెప్ప, రైతులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం

నవ తెలంగాణ - సిద్దిపేట

26న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో పెన్షనర్ల సంఘం భవనం (ఆర్డీవో ఆఫీస్ కాంప్లెక్స్) లో మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాదు వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహింపబడునని సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, యూనిట్ల అధ్యక్షులు జి.మహంకాళి,ఎ.రాములు, ఎ.భూ ంరెడ్డి, వి.గాల్ రెడ్డిలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ సిద్ధిపేట పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఏ వైనా కంటి సమస్యలున్నచో హెల్త్ కార్డుతో సహా కేంద్రానికి వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవలని అన్నారు. ఆవసరమున్న వారికి హైదరాబాదులో ఆవ రేషన్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజున హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ ఎదుగుదలకు కష్టపడ్డ కార్యకర్తలకు,నాయకులకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరేందర్ రెడ్డి, గజ్వేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి తెలిపారు. వారి వెంట రాచకొండ ప్రశాంత్, వెంకటేష్, నంద కుమార్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

భూముల్ని ఆక్రమించేందుకు యత్నించిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ- దుబ్బాక

ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన ఏక్ పసల్ భూముల్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఐదుగురిపై కేసు నమోదయింది.ఈ ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని కమ్మరపల్లిలో సోమవారం జరిగింది.ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.దుబ్బాక మండలం కమ్మరపల్లి పెద్ద చీకోడు గ్రామాల మధ్యనున్న పెద్ద చెరువుకు సంబంధించిన ఎఫ్ టీయల్ పరిధిలోని ఏక్ ఫసల్ భూములను ఇదే గ్రామాని కి చెందిన ఎల్లారెడ్డి,తిరుపతిరెడ్డి,మహేందర్ రెడ్డి,మల్లారెడ్డి,దేవయ్య అనే ఐదుగురు వ్యక్తులు సాగు చేసేందుకు రాత్రిపూట అక్రమంగా మట్టిని తీసుకొచ్చి చెరువులోని కొంతభాగాన్ని పూడ్చి ఆక్రమించేందుకు ప్రయత్నించారు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ఘటనస్థలికి వెళ్లి పరిశీలించారు.అక్రమంగా పోసిన మట్టిని తొలగించాలని 4 రోజుల గడువు ఇచ్చినప్పటికీ చెరువులో పోసిన మట్టిని తొలగించలేదు.దీంతో దుబ్బాక ఇరిగేషన్ ఏఈ జూనైద్ అలీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అయిదుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలి

డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్

నవ తెలంగాణ- మిరుదొడ్డి



అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వెంటనే అమలు చేసి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ డిమాండ్ చేశారు.దళితుల సమగ్ర అబి వృద్ధి,రక్షణపై అసెంబ్లీ లో చర్చించాలని డిమా ండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమ యంలో చేవెళ్ళలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ఎన్నికల మ్యా నిఫెస్టోలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేత్కర్ అభయ హస్తం పథకాన్ని 12 లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీ లాగానే మిగిలిపోయిందన్నారు. ఈ పథకానికి వెంటనే మార్గదర్శకాలను రూపొందించి వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతం పెంచుతామని ఎస్సీ, ఎస్టీ, ల ప్రత్యేక కమిషన్‌లను ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని ఎస్సీ,ఎస్టీ లపై పెరుగుతున్న హత్యాచారలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

చదువుకుంటేనే సమాజంలో విలువ

నవ తెలంగాణ- రాయపోల్



విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో ఉన్నత విలువ గుర్తింపు ఉంటుందని యెల్లు శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాలలో రాయపోల్ మండల కేంద్రానికి చెందిన యెల్లు నాగలక్ష్మి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థులకు ఫర్నిచర్, టేబుల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలువ, గౌరవం దక్కాలంటే చదువుతోనే సాధ్యమవుతాయని, ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆ గుర్తింపు ఉన్నతంగా ఉంటుందన్నారు.మా మాతృమూర్తి యెల్లు నాగలక్ష్మి వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.25 విలువగల ఫర్నిచర్, కుర్చీలు, టేబుల్స్ అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే విద్యనభ్యసిస్తారని వారికి సరైన ప్రోత్సాహం కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మట్టిలో మాణిక్యాలు తయారవుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తూ మెరుగైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా సామాన్యులకు అందనీ ద్రాక్షగా మారిందని అధిక ఫీజులు చెల్లించి పాఠశాలలో పిల్లలు చదివించే స్థాయిలో సామాన్య ప్రజలు లేరన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. తిమ్మక్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫర్నిచర్ కుర్చీలు, టేబుల్స్ బహూకరించినందుకు శ్రావణ్ కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు హనుమాన్‌దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం రెడ్డి, ఉపాధ్యాయులు రేణు మానస, గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందని గృహలక్ష్మి పథకాలు

- **6 గ్యారంటీలు అమలు ఎక్కడ**
- **వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు**



నవ తెలంగాణ- మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని గొప్పలు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు మేలు చేకూర్చడం లేదని వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నేటికీ గృహ జ్యోతి, గృహలక్ష్మి పథకాలు అందడం లేదని ఆరోపించారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల లోపు ఉన్న లబ్ధిదారులకు జీరో బిల్లు అమలు చేయడంతో పాటు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ అందిస్తామని ఎన్నికల ముందు చెప్పి చేతులెత్తేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కోడ్ అమల్లో ఉందని సాకులు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ లబ్ధిదారులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు చెట్టు తిరిగిన ఫలితం లేకపోవడం బాధాకరమన్నారు. లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే రాబోయే రోజుల్లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు హేమద్, రాధాకృష్ణ, చిరంజీవి పలువురు పాల్గొన్నారు.

పెరుగులగడ్డ పాఠశాలకు జిల్లా విద్యాశాఖ అభినందన

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని పెరుకలగడ్డ ప్రాథమిక పాఠశాలలో వేసవి సమ్మర్ క్యాంప్ తరగతులు, యోగా శిక్షణ సామార్థ్యాల పట్ల విద్యార్థులను ఆకట్టుకున్నందున జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అభినందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవివర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు అభ్యాసన నైపుణ్యాలు, పాఠ్య అంశాలపై నైపుణ్యాలు, సహపాఠ్య అంశాలు, ఒరిగామి పేపర్ ఆకృతుల తయారీ, యోగా శిక్షణలో వివిధ సామార్థ్యాల పట్ల వాలంటీర్‌లు దివ్య, అంజలిలు స్వచ్ఛంగా పనిచేశారన్నారు. అలాగే పాఠశాలకు స్టడీ మెటీరియల్ అందించినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అభినందించడంతో పాఠశాల అభివృద్ధిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. అలాగే అకాడమిక్ మానిటరింగ్ అధికారి భాస్కర్, రోమిల్ల, గ్రామస్థులు, తదితరులు అభినందించారు.